www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -233 బుధవారం 26 నవంబర్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/- 01
Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# ధర్మ ధ్వజం భారతీయ సంస్కృతికి చిహ్నం

- రామాలయ నిర్మాణ యజ్ఞానికి నేటితో పూర్ణాహుతి
- ధర్మ ధ్వజం భారతీయ సంస్కృతి పునర్వికాసానికి చిహ్నం
- ధ్వజారోహణతో శతాబ్దాల నాటి గాయాలు మానిపోయాయి
- అయోధ్య రామాలయ ధ్వజారోహణ కార్యక్రమంలో ప్రధాని మోదీ





**అయోధ్యప్రజావినికిడి,** భారతీయ సాంస్కృతిక చైతన్యానికి సాక్షిగా అయోధ్య నిలిచిందని దేశ ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. అయోధ్య రామాలయం శిఖరంపై జెండాను ఎగురవేసిన అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు. జై శ్రీరామ్ నినాదంతో ప్రధాని మోదీ తన ప్రసంగాన్ని ప్రారంభిం చారు. రామభక్తుల సంకల్పం సిద్ధించిందన్నారు. రామాలయ నిర్మాణ యజ్ఞానికి నేడు పూర్ణాహుతి జరిగిందని చెప్పారు. ధర్మ ధ్వజం కేవలం జెండా కాదని..భారత సంస్కృతి పునర్వికాసానికి చిహ్నమని ప్రధాని మోదీ అభివర్ణించారు. సంకల్పం, సఫలతకు ఈ ధ్వజం చిహ్నమని పేర్కొన్నారు. ధర్మ ధ్వజం శ్రీరాముడి సిద్ధాంతాలను ప్రపంచానికి చాటు తుందన్నారు. ధర్మ ధ్వజం ప్రపంచానికి మిగతా2లో...



## జిహెచ్ఎంసి పరిధి మరింత విస్తరణ

- ఓఆర్ఆర్ లోపలా, బయట ఉన్న మున్సిపాలిటీల విలీనం
- మొత్తం 27 మున్సిపాలిటీలను జిహెచ్ఎంసిలో విలీనం
- కొత్తగా మరో విద్యుత్ డిస్కమ్ ఏర్పాటుకు నిర్ణయం
- ఎన్‌టిపిసి ఆధ్వర్యంలో రామగుండంలో పవర్ ప్లాంట్ ఏర్పాటు
- పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ విభాగంలో పెట్టుబడులకు ఆహ్వానం
- తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయాలు



**హైదరాబాద్,ప్రజావినికిడి,**జీహెచ్ఎంసీని విస్తరించేందుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. హైదరాబాద్‌ను ఆనుకుని ఉన్నా 27 మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశమైన మంత్రివర్గం సుమారు 4 గంటలకుపైగా వివిధ అంశాలపై చర్చించింది. రాష్ట్ర మంత్రి వర్గం తీసుకున్న నిర్ణయాలను డిప్యూటి సిఎం,మంత్రి శ్రీధర్‌బాబు,జూపల్లి కృష్ణారావులు మీడియాకు వెల్లడించారు. హైదరాబాద్ తెలంగాణ కోర్ అర్బన్ ఏరియా పరిధిలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లన్నీ జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని కేబినెట్ మిగతా2లో...

## మన నాగరికత భారతదేశానికి పునాది

● మన మూలాల్లోకి తిరిగి కనెక్ట్ అవుదాం ● అయోధ్య ధ్వజ్ ఆరోహణపై పవన్



**అమరావతి,ప్రజావినికిడి,**మన సంస్కృతి, నాగరికత భారతదేశానికి పునాదిగా ఉన్నాయని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. సనాతన ధర్మం యొక్క లోతైన జ్ఞానం మనకు సహనం, శాంతి, సామరస్యంతో పాటు.. సృష్టి పట్ల లోతైన గౌరవాన్ని నేర్పిందని తెలిపారు. వలస పాలకులు, తూర్పు భారతదేశ వ్యాపారులు కలిసి మన భౌతిక సంపదను దోచుకోవడమే కాకుండా న్యూనత, తక్కువ ఆత్మగౌరవం వంటి విత్తనాలను కూడా నాటారని అన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు. మేధో, సాంస్కృతిక విధ్వంసాన్ని థామస్ బాబింగ్టన్ మెకాలే వంటి వ్యక్తులు చాకచక్యంగా ప్రణాళిక చేసి అమలు చేశారని చెప్పారు. వారు ఇంగ్లీషును సృష్టించడమే లక్ష్యంగా పెట్టుకున్నాడని, మన సొంత వారసత్వం గురించి సిగ్గుపడటం మిగతా2లో...

## చెక్ డ్యామ్ కూల్చివేత ఇసుక మాఫియా పనే...

- గుంపుల వద్ద డ్యామ్‌ను పరిశీలించిన హరీష్ రావు



**పెద్దపల్లి,ప్రజావినికిడి,** కెసిఆర్ హయాంలో ప్రాజెక్టుల గురించి మాట్లాడుతున్న సిఎం రేవంత్ రెడ్డి మల్లన్న సాగర్ ఎవరు కట్టారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు. పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం గుంపుల వద్ద పేల్చిన చెక్ డ్యామ్‌ను పార్టీ ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, దాసరి మనోహర్ రెడ్డి, రసమయి బాలకిషన్, నారదాసు లక్ష్మణ్‌రావుతో కలిసి మిగతా2లో...

## నగరంలో ఉన్న విలువైన భూములు హాంఫట్

- 9,292 ఎకరాలు ధారాదత్తం చేసేందుకు హిల్ట్ పాలసీ
- రాత్రికి రాత్రే బిలియనీర్ కావాలన్న లక్ష్యంతో కదుపుతున్న పావులు
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ విమర్శలు



**హైదరాబాద్,ప్రజావినికిడి,** సిఎం రేవంత్ రెడ్డి అవినీతి కోసమే హిల్ట్ పాలసీ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. 9,292 ఎకరాలు ధారాదత్తం చేసేందుకు హిల్ట్ పాలసీ అని అన్నారు. విద్యార్థులు, రాష్ట్ర ప్రజల భవిష్యత్తును తాకట్టు పెడుతూ రేవంత్ సర్కార్ హిల్ట్ పాలసీకి నిర్ణయం తీసుకుందని కేటీఆర్ అన్నారు. ఒకప్పుడు పరిశ్రమలు, ప్రజల ఉపాధి కోసం ఇచ్చిన భూములను ప్రైవేటు వ్యక్తులు అపార్ట్‌మెంట్లు కడతామంటే ప్రభుత్వం అనుమతినిస్తోందని తెలిపారు. దాదాపు మిగతా2లో...





## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025


ముఖ్యమంత్రి సమీక్ష సమావేశాలు ప్రారంభం

**హైదరాబాద్,ప్రజావినికిడి,**డిసెంబర్ 8, 9 తేదీల్లో నిర్వహించే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 నిర్వహణ, సంబంధిత ఏర్పాట్లపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వివిధ విభాగాల వారీగా సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు. మిగతా2లో...

## మోగిన స్థానిక ఎన్నికల నగారా

- మూడు విడతల్లో ఎన్నికల నిర్వహణ
- డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పోలింగ్
- అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వెల్లడి






**హైదరాబాద్,నవంబర్25ప్రజావినికిడి,** తెలంగాణలో పంచాయతీ ఎన్నికల నగారా మోగింది. మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించ నున్నారు. ఈ మేరకునోటిఫికేషన్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. మంగళ వారం సాయంత్రం నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఈ మేరకు వివరాలు వెల్లడించారు. మొత్తం మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించబోతున్నట్లు చెప్పారు. డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పోలింగ్ నిర్వహించబోతున్నట్లు చెప్పారు. ఉదయం 7 గంటలమిగతా2లో...

## చెక్‌డ్యామ్‌లు కుప్పకూలడంపై అనుమానం

- లోతైన దర్యాప్తు జరిపించాలన్న బండి
- సిఎం రేవంత్ రెడ్డికి లేఖ



**హైదరాబాద్,నప్రజావినికిడి,** తెలంగాణలో చెక్ డ్యామ్‌లు కూలిపోవడంపై అనుమానాలున్నాయని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. వీటిపై విచారణ జరగాలని అన్నారు. ఎందుకు ఇలా జరుగుతున్నా యో తేల్చాలన్నారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన బహిరంగ లేఖ రాశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మానేరు నదిపై కట్టిన చెక్ డ్యామ్‌లు కూలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తనుగుల- గుంపుల వద్ద చెక్ డ్యామ్ కూలడమే ఇందుకు మిగతా2లో...

# ధర్మ ధ్వజం భారతీయ సంస్కృతికి చిహ్నం

(మొదటి పేజీ తరువాయి)

ఒక స్ఫూర్తి, ప్రేరణ ఇస్తుందని స్పష్టం చేశారు. కర్మ,కర్తవ్యాల ప్రాముఖ్యాన్ని ధర్మ ధ్వజం వివరిస్తుందన్నారు. పేదలు, దుఃఖితులు లేని సమాజాన్ని మనం ఆకాంక్షిస్తున్నామని ప్రధాని మోదీ తెలిపారు. ఈ ధ్వజారోహణ కార్యక్రమంతో శతాబ్దాల నాటి గాయాలు మానిపోయాయన్నారు. ఒక వ్యక్తి పురుషోత్తముడిగా ఎలా ఎదిగారో అయోధ్య చెబుతు ఒదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయోధ్యలో ధ్వజారోహణ కార్యక్రమంతో శతాబ్దాల నాటి గాయాలు మానిపోయానని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారతీయ సాంస్కృతిక చైతన్యానికి అయోధ్య సాక్షిగా నిలిచిందన్నారు. రామభక్తుల సంకల్పం సిద్ధించింది. కోట్లాది మంది కల సాకారమైంది. శతాబ్దాల నాటి గాయాలు, బాధల నుంచి నేడు ఉపశమనం లభించింది. 500 ఏళ్లుగా ఉన్న సమస్య పరిష్కారమైంది. ఈ ఆలయ నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నమస్కరిస్తున్నా. రామాలయ నిర్మాణ యజ్ఞానికి నేడు పూర్ణాహుతి జరిగింది. ధర్మధ్వజం కేవలం జెండా కాదు.. భారతీయ సంస్కృతి పునర్వికాసానికి చిహ్నం. సంకల్పం, సఫలతకు ఈ ధ్వజం ప్రతీక. శ్రీరాముడి సిద్ధాంతాలను ఈ జెండా ప్రపంచానికి చాటుతుంది. స్ఫూర్తి, ప్రేరణను ఇస్తుంది. కర్మ, కర్తవ్యాల ప్రాముఖ్యాన్ని ధర్మధ్వజం చెబుతుందని మోదీ పేర్కొన్నారు. రాముడు కులం చూడడు.. కేవలం భక్తి మాత్రమే చూస్తాడు. ధర్మధ్వజంపై కోవిదార్ వృక్షం మన ఇతిహాసాల వైభవానికి ప్రతీకగా నిలుస్తుందని ప్రధాని తెలిపారు. అయితే మన చుట్టూ కొందరు ఇంకా బానిస భావజాలంతో ఉన్నారు. రాముడు ఓ కాల్పనిక వ్యక్తి అని వారు అంటున్నారు. అలాంటి బానిస భావజాలం ఉన్న వ్యక్తులకు చోటు ఇవ్వొద్దు. భారత్‌లో ప్రతి ఇంట్లో, ప్రతి మనసులో రాముడు ఉన్నాడు. ప్రజాస్వామ్యానికి భారత్ పుట్టినిల్లు. ఇది మన డీఎన్ఏలోనే ఉంది. శతాబ్దాల క్రితమే భారత్‌లో ప్రజాస్వామ్య విధానం ఉంది. తమిళనాడులోని ఉత్తర మేరూర్ శాసనం ప్రజాస్వామ్యం గురించి చెబుతోంది. వచ్చే వెయ్యేళ్లు భారత్ తన శక్తిని ప్రపంచానికి చాటాలి. మానవ వికాసానికి అయోధ్య కొత్త నమూనా ఇస్తుందని మోదీ వ్యాఖ్యానించారు. కాషాయ జెండా సూర్యవంశానికి చిహ్నమని, ఓం అక్షరం.. కోవింద వృక్షం .. రామరాజ్యానికి సంకేతంగా నిలుస్తుందన్నారు. సంకల్పానికి, సక్సెస్‌కు ఈ జెండా చిహ్నమన్నారు. వందేళ్ల పోరాటానికి.. రాబోయే వేల శతాబ్దాలకు ఈ జెండా రాముడి విలువలను చాటుతుందన్నారు. సత్యమే ధర్మం అని ప్రధాని మోదీ అన్నారు. వివక్ష, బాధ ఉండకూడదని, శాంతి.. సంతోషం ఉండాలన్నారు. పేదరికం ఉండకూడదని, ఎవరూ నిస్సహాయంగా ఉండరాదన్నారు. గుడికి రాలేని వారు, గుడిపై ఎగురుతున్న జెండాను చూసినా.. వారికి అంతే పుణ్యం దక్కుతుందని మన గ్రంథాలు చెబుతాయని, చాలా దూరం నుంచి కూడా జెండాను చూసి రామ్‌లల్లా పుట్టిన ప్రదేశం ఇదే అన్న ప్రేరణ పొందవచ్చు అన్నారు. ఈ అద్భుతమైన సందర్భంలో కోట్లాది మంది రామ భక్తులకు హృదయ పూర్వక గ్రీటింగ్స్ చెబుతున్నట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. రామాలయ నిర్మాణం కోసం సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. రామాలయ నిర్మాణంలో పాల్గొన్న ప్రతి ఒక్క కార్మికుడు, కళాకారుడు, ప్లానర్, ఆర్కిటెక్ట్, వర్కర్‌కు ప్రధాని మోదీ అభినందనలు తెలిపారు.

# జిహెచ్ఎంసి పరిధి మరింత విస్తరణ

(మొదటి పేజీ తరువాయి)

నిర్ణయం తీసుకుంది. ఔటర్ రింగ్ రోడ్ లోపల, బయట, ఓఆర్ఆర్‌ను ఆనుకొని ఉన్న 27 అర్బన్ లోకల్ బాడీస్ (మున్సిపాలిటీ, కార్పొరేషన్లను) జీహెచ్ఎంసీలో విలీనం చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పెద్ద అంబర్‌పేట్, జల్‌పల్లి, శంషాబాద్, తుర్కయంజాల్, మణికొండ, నార్సింగి, ఆదిభట్ల, మేడ్చల్, నాగారం, దమ్మాయిగూడ, పోచారం, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, తూంకుంట, తుక్కుగూడ, కొంపల్లి, దుండిగల్, బొల్లారం, తెల్లాపూర్, అమీన్‌పూర్, బడంగ్‌పేట్, బండ్లగూడ జాగీర్, మీర్‌పేట, బోడుప్పల్, నిజాంపేట్, పీర్జాదిగూడ, జవహర్‌నగర్ మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. దీంతో హైదరాబాద్ పరిధి మరింత పెరుగుతందన్నారు. అంతేకాకుండా మరో విద్యుత్ డిస్కమ్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రులు తెలిపారు. కొత్త డిస్కమ్ పరిధిలోకి లిఫ్ట్ ఇరిగేషన్ కనెక్షన్లు, హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై, వ్యవసాయ కనెక్షన్లు, మిషన్ భగీరథ కనెక్షన్లు వస్తాయన్నారు. వచ్చే పదేళ్లలో విద్యుత్ డిమాండ్‌కు అవసరమైన ఏర్పాట్లపై చర్చినట్లు వివరించారు. ఈ క్రమంలోనే 3వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ కొనుగోలు చేయాలని, ఈ మేరకు త్వరలోనే టెండర్లు పిలవాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ క్రమంలో 2 వేల మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ కొనుగోలుకు కేబినేట్ ఆమోదించింది. పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ విభాగంలో పెట్టుబడుల ఆహ్వానించాలన ఇనిర్ణయించారు. రాష్ట్రంలో పలు చోట్ల పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు అనువైన ప్రాంతాలున్నాయి. పంప్డ్ స్టోరేజీ పవర్ ప్లాంట్లను నెలకొల్పేందుకు ముందుకొచ్చే కంపెనీలు, పెట్టుబడిదారులకు అనుమతి ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇప్పటికే డిస్కమ్‌ల వద్ద ఉన్న ఎంవోయూలను కూడా పరిశీలించాలని నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో 10 వేల మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు అనుమతులు ఇవ్వాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఈ ప్లాంట్ల ఏర్పాటుకు ఆసక్తి ప్రదర్శించే కంపెనీలకు ప్రభుత్వమే అవసరమైన భూమిని కేటాయించి, నీళ్లను అందిస్తుంది. ఈ ప్లాంట్లలో ఉత్పత్తి చేసే విద్యుత్‌ను ముందుగా మన డిస్కమ్‌లకే అమ్మాలనే షరతుతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంటుంది. కొత్త పరిశ్రమలకు సొంతగా విద్యుత్ తయారీ చేసుకునేందుకు అనుమతి ఇవ్వనున్నారు. ఎన్టీపీసీ ఆధ్వర్యంలో రామగుండంలో 800 మెగావాట్ల ప్లాంట్ నిర్మాణం కోసం కేబినేట్ ఆమోదించింది. పాల్వంచ, మక్తల్‌లోనూ ప్లాంట్ల నిర్మాణ అవకాశాలపై పరిశీలన చేయాలని నిర్ణయించారు. హైదరాబాద్‌ను 3 సర్కిళ్లుగా విభజించి భూగర్భ కేబుల్ విద్యుత్ వ్యవస్థ ఏర్పాటుకు నిర్ణయించారు. భూగర్భ విద్యుత్ వ్యవస్థతోపాటు టీ ఫైబర్ కేబుళ్ల ఏర్పాటు చేయనున్నారు. భద్రాద్రి జిల్లా దుమ్ముగూడెం మండలం పెద్దనల్లవెల్లిలో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటుకు 20 ఎకరాల స్థలం కేటాయింపునకు ఆమోదించారు. అలాగే ములుగు జిల్లా జగ్గన్నపేటలో స్పోర్ట్స్ స్కూల్‌కు 40 ఎకరాలు కేటాయింపు ఇవ్వనున్నారు. జూబ్లీహిల్స్‌తోపాటు రాష్ట్రంలో మరికొన్ని అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌ల ఏర్పాటుకు నిర్ణయించారు.

# నగరంలో ఉన్న విలువైన భూములు హాంఫట్

(మొదటి పేజీ తరువాయి)

9,292 ఎకరాలు ధారాదత్తం చేసేందుకు హిల్ట్ పాలసీని తీసుకొస్తున్నారని కేటీఆర్ తెలిపారు. దాదాపు ఆ భూములన్నింటికీ రేవంత్ సోదరులు, అనుయాయులు ఒప్పందాలు చేసుకున్నారని పేర్కొన్నారు. లక్షన్నర గజం విలువ చేసే భూమికి 10 వేలు కడితే చాలని పాలసీ తెచ్చారని తెలిపారు. పారిశ్రామిక వాడల భూములను అమ్మి 4-5లక్షల కోట్ల కుంభకోణం చేయాలని చూస్తున్నాడని అన్నారు. అంబానీ, అదానీలను ఒకే దెబ్బకు క్రాస్ చేయాలని రేవంత్ రెడ్డి స్కెచ్ వేశారని తెలిపారు. రేవంత్ రెడ్డి మనుమలు, మునిమలు కూర్చొని తిన్నా కూడా అరిగిపోని ఆస్తిని వెనకేసుకోవాలని ఈ స్కామ్‌కు తెరతీశాడని చెప్పారు. 50-60 ఏళ్లుగా హైదరాబాద్ లో 21 పారిశ్రామిక వాడలు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. ప్రజల భూములు తీసుకుని ప్రభుత్వం పరిశ్రమలకు ఇచ్చిందని చెప్పారు. నగరం విస్తరిస్తున్న కొద్దీ పరిశ్రమలు మధ్యలోకి వచ్చాయని తెలిపారు. మేం అధికారంలో ఉన్నప్పుడు కూడా పారిశ్రామిక భూముల రెగ్యులరైజేషన్ ప్రతిపాదనలు వచ్చాయని తెలిపారు. కాలుష్యం లేని పరిశ్రమలు లేదా కంపెనీలు ఏర్పాటు చేయాలని సూచించామని చెప్పారు. అందుకే మేం గ్రిడ్ పాలసీ తీసుకొచ్చామని చెప్పారు. గతంలో 50 శాతం ఐటీ ఆఫీసులకు, 50 శాతం ఇతర అవసరాల కోసం ప్రభుత్వానికి తగిన ఫీజులు కట్టినంకనే అవకాశం ఇచ్చామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రైవేటు వ్యక్తుల లాభం కోసం ధారాదత్తం చేస్తోందని అన్నారు. భూదందాపై విద్యార్థి నాయకులు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. హిల్ట్ పాలసీపై కౌన్సిల్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు నిలదీశారని కేటీఆర్ గుర్తుచేశారు. తెలంగాణ వనరులను కాపాడుకునే బాధ్యత విద్యార్థులకు కూడా ఉందని తెలిపారు. విద్య, ఉపాధి, కాంట్రాక్టులు, రాజకీయాల్లో 42 శాతం కోటా ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చారని పేర్కొన్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు కాంగ్రెస్ అనేక హామీలిచ్చిందని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ల పెంపు కోర్టు ఆపింది.. మిగతావి ఎవరు ఆపారని ప్రశ్నించారు. అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే ముస్లింలందరికీ న్యాయం జరుగుతుందా అని ప్రశ్నించారు. ముస్లింలకు 4 వేల కోట్లు బ్జడెట్‌లో పెడతామని.. పెట్టలేదని మండిపడ్డారు. తెలంగాణపై బీఆర్ఎస్‌కు ఉన్న ప్రేమ ఏ పార్టీకి ఉండదని కేటీఆర్ అన్నారు. తెచ్చిన తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత మనదే అని పేర్కొన్నారు. తెలంగాణ వనరులను కాపాడుకునే బాధ్యత విద్యార్థులకు కూడా ఉందని తెలిపారు. కాంగ్రెస్ అరాచకాలపై విద్యార్థి రణభేరీ మోగించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. నాయకులు సమాజం నుంచి వస్తారు.. నాయకుల చుట్టూ తిరిగితే నాయకులు కారని వ్యాఖ్యానించారు.

# చెక్ డ్యామ్ కూల్చివేత ఇసుక మాఫియా పనే...

(మొదటి పేజీ తరువాయి)



పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానేరు నదిపై నిర్మించిన చెక్ డ్యామ్‌ను కూల్చివేసింది కాంగ్రెస్ నేతలేనన్నారు. కాంగ్రెస్ హయంలో చెరువులు, చెక్ డ్యామ్‌ల పేల్చివేత నిత్య చర్యగా మారిందన్నారు. గతంలో పెద్దపల్లి భోజన్న పేట వద్ద హుస్సేన్ మియావాగుపై కూడా చెక్ డ్యామ్ పేల్చివేశారని ఆరోపించారు. గుంపుల వద్ద చెక్ డ్యామ్ కూడా కులలేదని.. పేల్చారని ఇక్కడి రైతులే చెప్తున్నారన్నారు. ఇసుక మాఫియానే కూల్చివేసిందని, కాంగ్రెస్ పాలనలో వేల కొద్ది లారీల్లో ఇసుక తరలిస్తున్నారన్నారు. రాత్రికి రాత్రి చెక్ డ్యామ్ పేల్చేశారని.. భోజన్నపేటలో హుస్సేన్ మియావాగుపై చెక్ డ్యామ్ పేల్చివేస్తుంటే రైతులే పట్టుకున్నారన్నారు. అప్పుడు రైతులే కేసులు పెట్టారని.. పోలీసులు ఇప్పటివరకు దోషులను పట్టుకోలేదని ఆరోపించారు. తాజాగా మరో చెక్ డ్యామ్ పేల్చారని.. అప్పుడే పోలీసులు దోషులను శిక్షిస్తే.. ఈ రోజు గుంపుల చెక్ డ్యామ్‌కు ఈ పరిస్థితి రాకుండేదన్నారు. ఈరోజు వరకు పోలీసులు వాళ్లను పట్టుకోలేదని.. మూడు రోజులు అయిన ఇక్కడి పేల్చవేత దోషులను పోలీసులు పట్టుకోలేకపోయారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ వాళ్లను కాపాడుతుందని.. ఆనాడు గుండాలను అరెస్ట్ చేస్తే ఈ రోజు ఇక్కడి చెక్ డ్యామ్ పేల్చకపోయేవాళ్లని.. హైదరాబాద్‌లో ఇండ్లు, ఇక్కడ చెరువులు, చెక్ డ్యామ్‌లు కూలగొడుతున్నారన్నారు. కేసీఆర్ కట్టుడు.. కాంగ్రెసోళ్ల కూలగొట్టుడని.. మానేరు నది మీద చెక్ డ్యామ్‌లు కట్టి సస్యశ్యామలం చేశామన్నారు. పొంగులేటి శ్రీనివాస్‌కు చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్ కట్టిందని.. చర్యలు తీసుకోవాలంటే పొంగులేటిపై తీసుకోవాలన్నారు. రాఘవ కంపెనీని బ్లాక్ చేయాలన్నారు. పొంగులేటి నుంచి రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. ఏడాదికి 6 లక్షల ఎకరాలు నీళ్లు ఇస్తామని ఉత్తమ్ కుమార్ చెప్పిండని.. ఎక్కడ ఇచ్చారో చెప్పాలన్నారు. కమిషన్ల పేరిట కాలయాపన చేస్తున్నారని.. రెండేళ్లు అయిన కాళేశ్వరం రిపేర్ చేయడం లేదని.. కాళేశ్వరం కింద ఉన్న కాలువలు తవ్వడం లేదన్నారు. కాలువలు తవ్వితే కేసీఆర్‌కు పేరు వస్తుందని రైతును గోసపెడుతున్నారన్నారు. కాళేశ్వరం కూలిందని రేవంత్ రెడ్డి అంటున్నాడని.. మల్లన్న సాగర్ నుంచి హైదరాబాద్‌కు తీసుకుపోతున్న నీళ్లు కాళేశ్వరంవికావా అంటూ ప్రశ్నించారు. ఈ బ్లాస్టింగ్స్ చూస్తే కాళేశ్వరం కూడా పేల్చారని అనుమానం వస్తుందన్నారు. పెద్దపల్లిలో జిలిటెన్ స్టిక్స్‌తో కాంగ్రెస్ నాయకులు రెడ్ హ్యాండెడ్‌గా దొరికారని.. ఇసుక మాఫియాతో రూ.24 కోట్లు రికవరీ చేయాలన్నారు. ఎండాకాలం లోపే చెక్ డ్యామ్ నిర్మించాలని.. ఇసుక మాఫియాలో మంత్రుల వాటా ఉందని.. రాత్రిపూట పెద్దశబ్దం వినపడిందని అని మత్స్యకారులు చెప్తున్నారన్నారు. లక్ష క్యూసెక్కుల వరద వస్తే కూడా ఈ చెక్ డ్యామ్ చెక్కు చెదరలేదన్నారు. కూలితే రాత్రే ఎందుకు కూలింది? కూలలేదు కూల్చారు అంటూ ఆరోపించారు. కాంగ్రెస్‌కు రైతుల కన్నా ఇసుక మాఫియా ముఖ్యమన్నారు. టెర్రరిస్టులు కూడా ఇలాంటి పనులు చేయరని, టెర్రరిస్టులకు మించిపోయారని.. ఇసుక మాఫియా దోషులను శిక్షించకుంటే రాష్ట్రంలో మరిన్ని చెక్ డ్యామ్‌లు పేలుస్తారన్నారు. కేసీఆర్‌పై కోపంతో రాష్ట్ర రైతుల నోట్లో మట్టికొడుతున్నారని.. కాళేశ్వరం కూలిందని రేవంత్‌రెడ్డి అంటున్నాడని.. కాళేశ్వరంలో భాగంగా కట్టిన మల్లన్న సాగర్ నుంచి రూ.8వేల కోట్లతో హైదరాబాద్‌కు పైపులైన్ వేస్తా అంటున్నాడన్న హరీశ్ రావు.. మల్లన్న సాగర్ ఎవరు కట్టారు నీ తాత కట్టిండా..? కేసీఆర్ కాదా? అంటూ ప్రశ్నించారు. ఇసుక మాఫియాపై ఉన్నత స్థాయి విచారణ జరగాల్సిందేనన్నారు. నిందితులు ఎవరైనా వారి నుంచి రూ.24కోట్లు రికవరీ చేయాలని డిమాండ్ చేశారు.

# మన నాగరికత భారతదేశానికి పునాది

(మొదటి పేజీ తరువాయి)

నేర్పిన మేధో.. సాంస్కృతిక బానిసత్వానికి ఒక బ్లూప్రింట్ వంటి వారని అభివర్ణించారు. వలసవాదులు భౌతికంగా వెళ్లిపోయిన చాలా కాలం తర్వాత కూడా.. ఈ వలస మనస్తత్వానికి సంబంధించిన హ్యాంగోవర్ ఇప్పటికీ కొనసాగుతోందన్నారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో మన సొంత గుర్తింపును తిరిగి పొందేందుకు.. నిర్ణయాత్మక చొరవ తీసుకున్నందుకు సంతోషంగా ఉందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. రేస్‌కోర్స్ రోడ్ పేరును లోక్ కళ్యాణ్ మార్గ్‌గా మార్చడం ప్రజల దృష్టిని సంక్షేమం వైపు మారుస్తుందన్నారు. ఈరోజు శ్రీరామ జన్మభూమి ఆలయంలో ధ్వజారోహణం కార్యక్రమం.. సాంస్కృతిక పునరుజ్జీవనం, నాగరికత ధృవీకరణను సూచిస్తుందని చెప్పారు. మనందరిలో భారత్ భవిష్యత్తు ఉందని.. మన మూలాలతో తిరిగి కనెక్ట్ అవుదామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు.

# మోగిన స్థానిక ఎన్నికల నగారా

(మొదటి పేజీ తరువాయి)

నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్, మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపడతా మన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ నేటి నుంచే అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 29న ఎన్నికల షెడ్యూల్ ప్రకటించాం. కొన్ని కారణాల వల్ల అక్టోబర్ 9న షెడ్యూల్‌పై స్టే విధించారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ ఓటర్లు 1.66 కోట్ల మంది ఉన్నారు. 4,200 సర్పంచ్ స్థానాలకు, 37,440 వార్డులకు తొలి దశలో ఎన్నికలు నిర్వహిస్తాం అని ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. గురువారం నుంచి తొలి విడత పోలింగ్‌కు సంబంధించిన నామినేషన్లు స్వీకరించనున్నారు. రెండో విడత ఎన్నికలకు ఈ నెల 30 నుంచి, మూడో విడత ఎన్నికలకు డిసెంబర్ 3 నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. రెండో విడతలో 4,333 సర్పంచ్ స్థానాలు, 38,350 వార్డులకు పోలింగ్ జరగనుండగా.. మూడో విడతలో 4,159 సర్పంచ్ స్థానాలు, 36,452 వార్డులకు పోలింగ్ నిర్వహించనున్నారు.

# చెక్‌డ్యామ్‌లు కుప్పకూలడంపై అనుమానం

(మొదటి పేజీ తరువాయి)

నిదర్శనమన్నారు. బిఆర్ఎస్ పాలనతో కమీషన్లకు కక్కుర్తి పడి నాణ్యతను గాలికొదిలేయడం వల్లే ఈ దుస్థితి వచ్చిందన్నారు. గత ప్రభుత్వం హయాంలో చెక్ డ్యామ్‌లను నిర్మించిన కాంట్రాక్టర్లు కాంగ్రెస్ వాళ్లేనని అన్నారు. చెక్ డ్యామ్‌ల నిర్మాణం, నిధుల చెల్లింపులపై మీరు ఆదేశించిన విజిలెన్స్ విచారణ ఏమైందని బండి ప్రశ్నించారు. ఆనాడు బాధ్యులపై చర్యలు తీసుకొని దిద్దుబాటు చర్యలు తీసుకొని ఉంటే తనుగుల-గుంపుల చెక్ డ్యామ్ కూలేది కాదన్నారు. తప్పులను కప్పిపుచ్చుకోవడానికి కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి ఒకరిపై ఒకరు ఆరోపణలు చేస్తూ డ్రామాలాడుతున్నాయి. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే చెక్ డ్యామ్‌ల నిర్మాణాల్లో అక్రమాలు, కూలిపోవడంపై విచారణ జరిపించాలి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, వారి ఆస్తులు జప్తు చేసి ఆ సొమ్ముతోనే మళ్లీ డ్యామ్‌లు నిర్మించాలని బండి సంజయ్ లేఖలో పేర్కొన్నారు.

# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్ కు తుది మెరుగులు దిద్దుతున్నారు. మంగళవారం నుంచి నవంబర్ 30 వరకు కమాండ్ కంట్రోల్ సెంటర్లో వరుసగా ఈ సమీక్ష సమావేశాలు జరుగుతాయి. సీఎంతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్బాబు వరుసగా జరిగే అన్ని సమావేశాల్లో పాల్గొంటారు. ఆయా విభాగాల సమీక్షలో సంబంధిత మంత్రులు పాల్గొంటారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ నిర్వహణ ఏర్పాట్లు తదితర అంశాలపై మంగళవారం సీఎంతో పాటు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు, ఆయా విభాగాల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు పాల్గొన్నారు. బుధవారం మౌలిక వసతులు, అభివృద్ధిపై సీఎంతో పాటు మంత్రులు వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, సీతక్క, మోహమ్మద్ అజరుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి.. సంబంధిత విభాగాల అధికారులు పాల్గొంటారు. నవంబర్ 28న విద్య, యువజన సంక్షేమంపై సాయంత్రం 4 గంటలకు సీఎంతో పాటు మంత్రులు వాకాటి శ్రీహరి, వివేక్ వెంకటస్వామి, సంబంధిత విభాగాల అధికారులతో సమీక్షిస్తారు. సాయంత్రం 6 గంటలకు టూరిజం, టెంపుల్ టూరిజంపై మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ సంబంధిత అధికారులతో సమీక్షిస్తారు. నవంబర్ 29 వ్యవసాయం, సంక్షేమ విభాగాలతో సాయంత్రం 4 గంటలకు: మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, వాకాటి శ్రీహరి సంబంధిత అధికారులుతో సమీక్షిస్తారు. సాయంత్రం 6 గంటలకు మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , సీతక్క, మోహమ్మద్ అజరుద్దీన్ పాల్గొంటారు. నవంబర్ 30న ఆరోగ్య రంగంపై సీఎంతో పాటు మంత్రి దామోదర్ రాజనరసింహ సంబంధిత అధికారులు పాల్గొంటారు.

# పని ఒత్తిడితో బిఎల్‌వోల మృతి

- సుప్రీంను ఆశ్రయించిన పలు రాష్ట్రాలు
- నివేదిక కోరిన కేంద్ర ఎన్నికల సంఘం



**న్యూఢిల్లీ,నప్రజావినికిడి,** తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పక్రియ కొనసాగుతోంది. అయితే అధిక పనిభారం, ఒత్తిడి కారణంగా బూత్ లెవెల్ అధికారులు పలువురు మరణించినట్టు ఆరోపణలు వస్తుండటంపై భారత ఎన్నికల సంఘం దృష్టి సారించింది. దీనిపై వివరాలు కోరుతూ 12 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల ముఖ్య ఎన్నికల అధికారుల నుండి మంగళవారంనాడు నివేదికలను కోరింది. బీఎల్‌ఓలు పని ఒత్తిడి కారణంగా మరణిస్తున్నారని, ఎస్ఐఆర్‌ను నిలిపివేయాలని పలు రాష్ట్రాలు ఇప్పటికే సుప్రీంకోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో కేంద్ర ఎన్నికల కమిషన్ తాజా చర్యలు చేపట్టింది. ప్రస్తుతం పలు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితా సవరణ విధుల్లో ఉన్న కొందరు బీఎల్‌ఓలు తీవ్రమైన పనిభారం, ఒత్తడిని ఎదుర్కొంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి. మూడు వారాల్లో 16 మంది బీఎల్‌ఓలు మరణించినట్టు కథనాలు రావడం కూడా రాజకీయ వివాదానికి దారితీసింది. కేంద్ర ఎన్నికల సంఘం హడావిడి పక్రియపై పలు పార్టీలు విమర్శలు గుప్పించాయి. పశ్చిమబెంగాల్, తమిళనాడు, కేరళ, రాజస్థాన్, గుజరాత్ వంటి రాష్ట్రాల్లో ఈ మరణాలు నమోదైనట్టు కథనాలు వచ్చాయి. బీఎల్‌ఓల మరమాణాలపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ, బెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఇవి ఎస్ఐఆర్ సంస్కరణలు కావని, బలవంతంగా రుద్దుతున్న నిరంకుశత్వమని రాహుల్ విమర్శించారు. ఈ పక్రియతో ఇంకా ఎన్ని ప్రాణాలు కోల్పోవాలి? ఎన్ని మృతదేహాలు చూడాలని మమతాబెనర్జీ ప్రశ్నించారు. బీఎల్‌ఏలకు సరైన వనరులు కల్పించకుండా హడావిడిగా ఎస్ఐఆర్ పక్రియ నిర్వహించడమే ఈ మరణాలకు కారణమని అన్నారు. ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా పశ్చిమబెంగాల్‌లోని బనగావ్‌లో మమతాబెనర్జీ మంగళవారంనాడు భారీ ర్యాలీ నిర్వహించారు.

# స్థానిక ఎన్నికల కోసమే ఇందిరమ్మ చీరలు

## బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ కందూరి మనోహర్ రెడ్డి



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కొందుర్గు మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ కందూరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, అసందర్భంగా గ్రామాలలో మహిళలకు ఇస్తున్న ఇందిరమ్మ చీరలు ఎన్నికల తాయిలమే తప్ప మరొకటి కాదు అని అన్నారు.ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్,ఇచ్చిన హామీలను విస్మరించి ఎలాంటి సందర్భం లేకుండా చీరలు పంచడం హాస్యాస్పదం అన్నారు.కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే గ్రామాలలో మహాలక్ష్ములకు 2500 రూపాయలు, వృద్ధులకు, వితంతువులకు 4000 పెన్షన్, వికలాంగులకు 6000 పెన్షన్,రైతులకు రెండు లక్షల రూపాయల పూర్తి రుణమాఫీ,కౌలు రైతులకు 12000 రూపాయలు, సకాలంలో రైతు భరోసా విడుదల,సన్న వరికి 500 రూపాయల బోనస్,నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి,విద్యార్థులకు విద్యా భరోసా పథకము, యువతులకు స్కూటీల పంపిణీ, 500 కే సిలిండర్ వంటి 420 హామీలను అమలు చేసి స్థానిక ఎన్నికల్లో ఓట్లు అడగడానికి రావాలని ప్రశ్నించారు.ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన మీకు స్థానిక ఎన్నికల్లో కర్రు కాల్చి వాత పెట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.మోసకారి కాంగ్రెస్ని భూస్థాపితం చేస్తే తప్ప అభివృద్ధి సాధ్యం కాదని,రాబోయే స్థానిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గ్రామాలలో గెలిపించాలని అభ్యర్థించారు.ఈ సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు మంగన్న బలవంత్ రెడ్డి,బోయ శంకర్,కొమరబండ శ్రీశైలం,సున్నాల అంజయ్య,బోయ అశోక్,మంగలి యాదయ్య,బోయ శేఖర్,మొడుసు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు వడ్డీ లేని రుణాలతో స్వయం సమృద్ధి సాధించాలి





## రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**ప్రజావినికిడి, (రాజేంద్రనగర్): నవంబర్ 25,** రాష్ట్రంలో మహిళలు స్వయం ఉపాధి కార్యక్రమాలు చేపట్టి ఆర్థిక స్వావలంబన, స్వయం సమృద్ధి సాధించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పురపాలక పరిధిలోని మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వయం సహాయక మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందజేశారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని మొత్తం 932 మహిళా స్వయం సహాయక సంఘాలకు 1,6 29, 376 చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, మహిళలు తమ ఆర్థిక కార్యకలాపాలను మెరుగుపరుచుకోవడానికి కొత్త వ్యాపారాలు ప్రారంభించడానికి వడ్డీ లేని రుణాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు.మహిళా సాధికారక ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. మహిళలు ఆర్థికంగా స్వతంత్రులుగా ఎదగడానికి గొప్ప అవకాశం కల్పిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటరెడ్డి,ఎంపీడీవో మున్ని,ఎమ్మార్వో రవీందర్ దత్,తలారి మల్లేష్ ముదిరాజ్, ప్రభు సాగర్,శ్రీకాంత్ గౌడ్,స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు మహిళా సంఘాల సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సీసీఎస్ ను ఆశ్రయించిన జాగృతి అధికార ప్రతినిధి




**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):** కల్వకుంట్ల కవితపై నేషనల్ మీడియాలో అసభ్య పదజాలం, అవమానకరమైన పోస్టుల గురించి హైదరాబాద్ సైబర్ క్రైమ్ డిసిపిని కలిసి వినతి పత్రాన్ని అధికార ప్రతినిధి మనోజ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితపై సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ అయిన ఫేస్ బుక్,ఇన్స్టాగ్రామ్, ట్విట్టర్ లలో కొంతమంది బీఆర్ఎస్ సోషల్ మీడియా వారు అసభ్య పదజాలంతో కామెంట్లు పోస్టులు, అవమానకరంగా కంటెంట్ ప్రచురిస్తున్నారని ధ్వజమెత్తారు. ఇలాంటి పోస్టుల వలన ప్రజలలో తప్పుడు అభిప్రాయాలను, తెలంగాణ ఆడబిడ్డల మనోభావాలను,ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ అంశంపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని సైబర్ క్రైమ్ డిసిపికి విన్నవించారు.వినతి పత్రం అందించిన వారిలో యూత్ వింగ్ వైస్ ప్రెసిడెంట్ నిషా, చార్మినార్ అధ్యక్షులు పి.రాధకృష్ణ,గ్రేటర్ హైదరాబాద్జనరల్ సెక్రెటరీ తేజ చౌదరి, సీనియర్ నాయకురాలు బీ.గీత గౌడ్,డాక్టర్ వికాస్ తదితరులు పాల్గొన్నారు.


# మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసిన ఓలమ్ ఫుడ్ ఇంగ్రిడియంట్స్ ఆర్వో సంస్థ

**ప్రజావినికిడి,(వాజేడు):నవంబర్ 26,**

వాజేడు గ్రామ ప్రజలకు అందుబాటులో ఓలమ్,ఫుడ్ ఇంగ్రిడియంట్స్ ఆర్వో కంపెనీ వారి సహాయకారంతో అర్చకులు రవీంద్ర చారి ఆధ్వర్యంలో మంగళవారం పేరూరు చిన్నగొల్లగూడెం గ్రామంలో 1000 లీటర్ల కేపాసిటీ గల మినరల్ వాటర్ ప్లాంట్ఏర్పాటు చేసారు దీని ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిలుగా పేరూరు ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ హాజరై రిబ్బన్ కట్ చేసి,కొబ్బరికాయ కొట్టి, ప్రారంభోత్సవం చేశారు.వారు మాట్లాడుతూ,మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన పేరూరు గ్రామానికి మినరల్ వాటర్ ఏర్పాటు చేయటం చాలా సంతోషంగా ఉందని,ఓలమ్,ఫుడ్ ఇంగ్రిడియంట్స్ ఆర్వో కంపెనీ వారు మారుమూల ఏజెన్సీ ప్రాంతా ప్రజలకు మరెన్నో సేవలు అందించాలని కోరారు.అలాగే స్థలం దాత బొల్లె. ఆదినారాయణ ను అభినందించారు.తెలంగాణ,ఆంధ్ర ఫుడ్



ఇంగ్రిడియంట్స్ ఆర్వో కంపెనీ డిప్యూటీ మేనేజర్ ఆదిత్య మాట్లాడుతు.పేరూరు తెలంగాణ చివరి మారుమూల ఏజెన్సీ ప్రాంతం కావటంతో మినరల్ వాటర్ ఏర్పాటు చేయటం జరిగిందని, ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని,ఇంతకు ముందు సంవత్సరం మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి,ప్రజలకు వైద్య పరీక్షలు చేసి తగు మందులు అందించమని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ క్లస్టర్ లీడర్



హరికృష్ణ,ఆర్గనైజర్ సాంబశివరావు,సూపర్వైజర్ లక్ష్మణ్,ములుగు జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి విక్రాంత్, మాజీ సర్పంచ్ సరస్వతి,శేషు,బొల్లె ఆదినారాయణ, తాడూరి సంపత్, ఆంద్రా శీను,సుంకరి వెంకటనరసయ్య, నరసింహారావు,బొల్లె వెంకన్న,ప్రజ ప్రతినిధులు, నాయకులు,పలు గ్రామప్రజలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వెలిజర్ల గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ

## కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ యువ నాయకులు జంగారి రవి, నరసింహారెడ్డి

**ప్రజావినికిడి,(షాద్ నగర్):** నియోజకవర్గంలోని ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని వెలి జర్ల గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్య క్రమాన్ని స్థానిక మహిళ సంఘాల నేతల కాంగ్రెస్ నేతలు, అధికారులతో కలిసి ఇందిరమ్మ చీరలను మహిళలకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వాడ్యాల నర్సిం హ్మా రెడ్డి మాట్లాడుతూఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని తెలిపారు.ఉచిత ఆర్టీసీ ప్రయాణం,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,రూ.500కు గ్యాస్ సిలిండరు, ఇందిరమ్మ ఇళ్లు,సన్న బియ్యం పంపిణీ వంటి పథకాలు ఇప్పటికే అమల్లో ఉన్నాయని వివరించారు.కోటి మహిళలను కోటీశ్వరులు చేయడం లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని, మహిళలను ఆర్థికంగా మరింత బలపడేలా ప్రభుత్వ ప్రణాళికలు చేస్తోందని వెల్లడించారు. మహిళలకు వడ్డీలేని రుణాలు,పెట్రోల్ బంకుల యాజమాన్యం, సోలార్ ప్లాంట్లు,ఆర్టీసీ బస్సుల యాజమాన్యం వంటి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. 18 ఏళ్లు దాటిన అర్హులైన ప్రతి మహిళకు చీర అందేలా పర్యవేక్షణ జరుగుతోందన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ



కార్యదర్శి యాదయ్య,మాజీ ఎంపీటీసీ సభ్యులు వాడ్యాల నరసింహరెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు వాడ్యాల శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ ఈరమోని రాజు మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జాంగారి జంగయ్య, కాంగ్రెస్ పార్టీ నేతలు జాంగారి రవి,కటికెల తిరుపతి యాదవ్,తుప్పరి శేఖర్,దేవగిరి కృష్ణ,అనిమి చిన్న శివ రాజ్ గౌడ్,కందురి ముకుంద గౌడ్,అనిమి గణేష్ గౌడ్,కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మట్ట వెంకటేష్ గౌడ్, కావాలి కెవిఎం,ఎర్ర పెంటయ్య,దాస్య నాయక్,దామర్ల పల్లి యాదయ్య,దిర్శనమ్ వెంకటేష్,పెద్ద వెంకటయ్య,యువ నాయకులు అనిమి అఖిల్ గౌడ్,వట్టెల మహేష్ ,దొడల శ్రీనివాస్ యాదవ్,మహేష్ యాదవ్,మంగలి ప్రవీణ్,మంగలి శ్రీధర్ మహిళ సంఘాల ప్రతినిధులు పుష్ప, అనిత తదితరులు పాల్గొన్నారు.

## సయ్యద్ సుల్తాన్ ఫౌండేషన్,ఫెమినా మహిళా మండలి

# అధ్వర్యంలో ఘనంగా సన్మానం




**ప్రజావినికిడి,(షాద్ నగర్):** ఇటీవలే కుంగ్ ఫు,కరాటే లో నంది అవార్డు,లెజెండరీ మార్షల్ ఆర్ట్స్ లైఫ్ టైం లేగసి అవార్డు పొందిన షాద్ నగర్ న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్ కు అరుదైన గౌరవం దక్కింది.సయ్యద్ సుల్తాన్ ఫౌండేషన్, ఫెమినా మహిళా మండలి ఫౌండర్ అండ్ చైర్మన్ సయ్యద్ అలియా సుల్తానా అధ్యర్యంలో సోమవారం ఫరూక్ నగర్ లో గల అంజుమన్ ఫంక్షన్ హాల్ లో గౌరవంగా శాలువా,పూలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్బంగా మాస్టర్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ,నేటి సమాజం లో ఆడపిల్లలు,మహిళలకు రక్షణ లేకుండా ఉందని నిత్యం ఎక్కడో ఒకచోట మహిళలపై అఘాయిత్యాలు జరుగుతున్నాయని అందుకే మహిళలు, ఆడపిల్లలు దృడంగా తయారవ్వాలని,ఆత్మరక్షణ కొరకు కరాటే, కుంగ్ ఫు వంటి విద్యలు నేర్చుకోవాలని వాటితోనే మనల్ని మనం స్వీయ రక్షణ చేసుకోగలుగుతామని అన్నారు.ఈ సందర్బంగా తనను సన్మానించినదుకు అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

# అల్లిపూర్ గ్రామంలోని 40 డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీ..


## పేదల సంక్షేమానికే కాంగ్రెస్ ప్రథమ ప్రాధాన్యం

## -ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**ప్రజావినికిడి,(మహబూబ్ నగర్):**

పేదల సంక్షేమానికే పెద్దపీట వేస్తూ,నిరంతరం ప్రజల పక్షాన నిలిచే ప్రభుత్వంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని గౌరవ మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మహబూబ్ నగర్ గ్రామీణ మండలానికి చెందిన అల్లిపూర్ గ్రామంలోని 40 డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని,లాటరీ పద్ధతిలో పార్టీలకు అతీతంగా లబ్ధిదారులను ఎంపిక చేసి గృహ పట్టాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రంలో ఇల్లు లేని పేద కుటుంబం ఉండకూడదనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ప్రతి పేద



కుటుంబం స్వంతింటి కల సాకారం కావాలనే లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో సంక్షేమ పాలన వేగంగా అమలవుతోందని అన్నారు.

గౌరవంతో జీవించే అవకాశాన్ని కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొంటూ,డబుల్ బెడ్రూం ఇళ్ల ద్వారా పేదల జీవితాల్లో స్థిరత్వం,భద్రత, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని తెలిపారు.అభివృద్ధి ఫలాలు నిజమైన లబ్ధిదారులకు చేరాలనే ఉద్దేశంతోనే పారదర్శకంగా లాటరీ విధానం అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు.ప్రజల విశ్వాసమే తమ బలం అని పేర్కొంటూ, భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాల ద్వారా నియోజకవర్గాన్ని ఆదర్శంగా నిలబెడతామని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి,ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇంచార్జ్ గోనెల శ్రీనివాసులు,మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి,డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, ఆర్డీవో నవీన్, తహసీల్దార్ బి.శ్రీనివాసులు ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొని పాల్గొన్నారు.

# చెక్కలోని గూడలో అగ్నిప్రమాద బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి సీనియర్ నాయకులు

**ప్రజావినికిడి,(షాద్ నగర్):** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కొందుర్గు మండలంలోని చెక్కలోని గూడ గ్రామంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా నిరుపేద కుటుంబానికి చెందిన బోయ ఆంజనేయులు ఇల్లు ఇటీవల అగ్ని ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో ఇల్లు పూర్తిగా ధ్వంసమై ఆ కుటుంబం తీవ్రంగా నష్టపోయింది.ఈ విషయంతెలుసుకున్న భారతీయ జనతా పార్టీ,సీనియర్ నాయకులు, కార్యకర్తలు,పార్టీలోని ఇతర ముఖ్య నాయకులతో కలిసి,ప్రమాదం జరిగిన ఇంటిని పరిశీలించి,అగ్నిప్రమాదంతో



నష్టపోయిన బోయ ఆంజనేయులు కుటుంబ సభ్యులను పరామర్శించి,వారికి ధైర్యాన్ని అందించారు.ఈ కష్ట సమయంలో వారికి అండగా నిలుస్తూ,బాధితులకు బిజెపి శంకర్ తక్షణ సహాయంగా ఆర్థిక సాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా,బీజేపీ నాయకులు మాట్లాడుతూ, నష్టపోయిన కుటుంబానికి ప్రభుత్వపరంగా కూడా తగిన సహాయం అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మనోహర్ రెడ్డి,మండల అధ్యక్షుడు చిట్టెం లక్ష్మీకాంతం రెడ్డి,కొమరబండ శ్రీశైలం,బలవంత్ రెడ్డి,శివారెడ్డి,సున్నల అంజయ్య,అశోక్,యాదయ్య, జి,శేఖర్,యాదగిరి,రవి తదితరులు పాల్గొన్నారు.

# కేశంపేట మండలం పాపిరెడ్డిగూడ గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ

## పాల్గొన్న కేశంపేట్ మాజీ జెడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**షాద్ నగర్ నియోజకవర్గంలోని కేశంపేట మండలం పాపిరెడ్డి గూడ గ్రామంలో తెలంగాణ ఆడపడుచులను తోబుట్టువులు గా భావించి వారికీ ఎల్లప్పుడూ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని కేశంపేట మండల మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి అన్నారు.వారి స్వగ్రామం కేశంపేట మండల పరిధిలోని పాపిరెడ్డి గూడ గ్రామంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు మరియు గ్రామ పెద్దలతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్న ఇందిరమ్మ చీరలను ఈ రోజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకగా ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నట్లు,పేద మహిళల అభ్యున్నతికి, మహిళలఎదుగుదలను ఆకాంక్షిస్తూ మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని, నిరంతరం మహిళల అభివృద్ధిని కోరుకుంటుందని,కోటి మంది మహిళలను లక్షధికారులను చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారలు అందిస్తుందని తెలిపారు.రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు,గ్రామ పెద్దలు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రగ్మ హాస్పిటల్ ఘనంగా ప్రారంభోత్సవం..

## వైద్య రంగంలో దూసుకెళ్తున్న ప్రగ్మ సూపర్ స్పెషలిటీ హాస్పిటల్స్..





**ప్రజావినికిడి,(ఇబ్రహీంపట్నం):**
తుర్కయంజాల్ మెయిన్ రోడ్ పై రొక్కం సత్తిరెడ్డి ఫంక్షన్ హాల్ ఎదురుగా ప్రగ్మ హాస్పిటల్‌ను మంగళవారం ఘనంగా ప్రారంభించారు. హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ వంశీ మోహన్, రేడియాలజిస్ట్ డాక్టర్ కార్తీక్,తదితరులు రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభోత్సవాన్ని నిర్వహించారు.ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ, తుర్కయంజాల్ ప్రాంతంలో ప్రగ్మ హాస్పిటల్స్ మూడవ బ్రాంచ్ ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ప్రజలకు సమీపంలోనే అత్యాధునిక వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ కొత్త బ్రాంచ్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇప్పటివరకు స్థానిక ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో సిటీ లోకి ప్రయాణించి వైద్యం పొందాల్సి వచ్చేదని, ఇకపై ఆ సమస్య పూర్తిగా తీరనుందని చెప్పారు.కార్పొరేట్ స్థాయిలోనే సదుపాయాలు, ఐసీయూ,ఆపరేషన్ థియేటర్,స్పెషల్ రూమ్స్,జనరల్ వార్డ్, అత్యవసర సేవలు, ఎమ్మారై,సిటీ స్కాన్, ల్యాబ్,డయగ్నస్టిక్ సేవలు,స్పెషలిటీ డాక్టర్ల సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రత్యేక ఆరోగ్య ప్యాకేజీలు,చిన్న పిల్లల వైద్యం,వృద్ధుల ఆరోగ్య పరీక్షలు,బీపీ, షుగర్,హృదయ సంబంధిత పరీక్షలు, అన్ని రకాల ఇన్సూరెన్స్ లుఆరోగ్య శ్రీ సేవలు అందించే విధంగా సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.సామాన్య ప్రజలకు అందుబాటు ధరల్లో చికిత్స అందించడమే తమ ధ్యేయమని తెలిపారు.సమాజానికి తిరిగి సేవ చేయాలనే ఉద్దేశంతో త్వరలో పేదలకు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి,ఆరోగ్య జాగృతి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ప్రారంభోత్సవంలో భాగంగా స్థానికంగా ఉండే షైన్ ఓల్డేజ్ హోమ్ లోని వృద్ధులకు సేవా భావంతో ఆహారం పంపిణీ నిర్వహించారు. త్వరలోనే స్థానికులకు ఉచిత ఆరోగ్య కార్డ్ అందజేసే కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు యాజమాన్యం తెలిపింది.ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ శ్రీనివాస్ గౌడ్,వైద్య బృందం,సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు,పెద్ద సంఖ్యలో,స్థానికులు, ప్రజలు పాల్గొన్నారు.

# అమ్మవారి గుడికి వెళ్లే దారి వదిలించాలని ఎమ్మెల్యే కు వినతి పత్రం

## దారి మూసి వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి :దళిత సంఘం అధ్యక్షులు చేవెళ్ల గిరి..

## అమ్మవారి గుడికి వెళ్లే విధంగా దారిని ఏర్పాటు చేయాలి: మాజీ సర్పంచ్ లింగం యాదవ్..మాజీ సర్పంచ్ ప్రసన్న లింగం..



**ప్రజావినికిడి, (శంషాబాద్):**రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధి కోత్వాల్‌గుడా భూధాన్ రెవిన్యూ సర్వేనెంబర్ 1లో పొచ్చమ్మ అమ్మవారి గుడి ఉంది. అయితే గ్రామానికి చెందిన దలిత బస్తీకి చెందిన వారంతా తాతల ముత్తాతల నుండి అదే గుడికి మొక్కులు సమర్పించుకుంటారు. అయితే ఈ మద్య పొచమ్మ దేవాలయానికి వెళ్ళే దారిని కొందరు వ్యక్తులు ప్రీకాస్ట్ తో మూసివేసారని దళిత సంఘం అధ్యక్షులు చేవెళ్ల గిరి మాజీ సర్పంచ్ ప్రసన్న లింగం యాదవ్ తో కలిసి అమ్మవారి గుడికి వెళ్లే విధంగా రోడ్డు వదిలించాలని స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు వినతి పత్రం అందించారు. అనంతరం పోచమ్మ అమ్మవారి దేవాలయానికి వెళ్లకుండా రోడ్డు మూసివేసిన వారిపై విచారణ చేసి చర్యలు తీసుకొని అమ్మవారి గుడికి వెళ్లే విధంగా సజావుగా దారి ఏర్పాటు చేయాలని స్థానిక ఎమ్మార్వో రవీందర్ దత్ కు, ఆర్డిఓ కొప్పుల వెంకట్ రెడ్డి కి గ్రామస్తులు వినతి పత్రం అందించారు.కొందరు వ్యక్తులు అమ్మవారి గుడికి వెళ్లకుండా వేసిన ఫ్రీ కాస్ట్ వల్ల పొచ్చమ్మ దేవాలయానికి వెళ్లడానికి వీలులేకుండా అయిందని.దీంతో గ్రామస్తులు తో వాళ్ళ వద్దకు వెళ్లి అడిగే ప్రయత్నం చేస్తే గ్రామస్తులను బెదిరిస్తున్నారని దళిత సంఘం అధ్యక్షులు చేవెళ్ల గిరి మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ అన్నారు.తమ తాతా ముత్తాతల నుండి మొక్కులు తీర్చుకుంటున్న గుడికి దారి మూసివేస్తే ఎలా అంటూ గ్రామస్తులు అలాగే దళిత సంఘాలు అందోళన వ్యక్తం చేస్తున్నారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వెంటనే అమ్మవారి గుడికి వెళ్లే విధంగా అధికారులు చర్యలు చేపట్టి గ్రామస్తులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించినట్టు తెలిపారు.కోత్వాల్ గూడ గ్రామస్థులు నాయకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గ్రామంలో అమ్మవారి గుడి రోడ్డు ను పరిశీలించి చర్యలు చేపడతామని గ్రామస్తులు దేవాలయానికి వెళ్లడానికి సరైన మార్గం ఏర్పాటు చేయడానికి చర్యలు చేపడతామని అధికారులు తెలిపినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్వాల్ గూడ మాజీ సర్పంచ్ ప్రసన్న లింగం యాదవ్,నీరటి నరసింహ పత్యార నవీన్,దేవాలయ కమిటీ చైర్మన్ గంధం రవి,శేఖర్ గుప్తా, నర్సింగ్ రావు,అల్వాల్ అంజయ్య,అధ్యక్షులు చేవెళ్ల గిరి,మాజీ అధ్యక్షులు పత్యార శీను,చేవెళ్ల రాజేష్, ప్రధాన కార్యదర్శి చేవెళ్ల రాకేష్,శీర్ల మహేష్,మల్లేష్ యాదవ్,పత్యార రాములు,మహిపాల్ రెడ్డి,మేకగూడెం శ్రీను, పాల్గొన్నారు.

# జల్పల్లిలో మురుగునీటి శుద్ధ కేంద్రానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.





**ప్రజావినికిడి,(హైదరాబాద్):**మహేశ్వరం నియోజకవర్గంలోని జలపల్లి మున్సిపాలిటీ హుందాసాగర్ సమీపంలో46 కోట్ల వ్యయంతో 23 ఎమ్ ఎల్ డి ఎస్.టి.పీ (ఎస్ టి పి) నిర్మాణ పనులకు మాజీ మంత్రివర్యులు మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రంగారెడ్డి జిల్లాకు మొత్తం 31ఎస్ టి పి లు మంజూరు కాగా,అందులో లిమహేశ్వరం నియోజకవర్గానికి ?151 కోట్ల నిధులతో తో నాలుగు ఎస్ టిపి లు ఆమోదం పొందినట్లు తెలిపారు.ఈ ప్రతిపాదనలు 2022లోనే సిద్ధమైనవని పేర్కొన్నారు.చెరువులు మురికి కూపాలుగా మారుతున్న నేపథ్యంలో,వాటిని మళ్లీ సస్యశ్యామలంగా మార్చేందుకుఎస్.టి.పీల ద్వారా శుద్ధిచేసిన నీటిని చెరువుల్లోకి మళ్లించే పనులు చేపడుతున్నామన్నారు.ఎస్.టి.పీలు పూర్తికావడంతో నియోజకవర్గ చెరువుల పునరుద్ధరణకు, పరిశుభ్రతకు,పర్యావరణ పరిరక్షణకు ఎంతో మేలు చేకూరుతుందని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు.అంతేకాకుండా బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో కూడా ఉన్నటువంటి చెరువుల కూడా అతి త్వరలోనే ఇట్టి ఎస్ టి పి ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు పంపించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎమ్‌డబ్ల్యూఎస్‌బి అధికారులు సిజిఎం సుజాత,డీజీఎం రాజ్‌కుమార్, భానుచందర్, మేనేజర్ తదితరులు జల్పల్లి మున్సిపాలిటీకి చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో గర్భాశయ క్యాన్సర్ అవగాహన సదస్సు






**ప్రజావినికిడి, (నాంపల్లి):**
తెలంగాణ నాన్-గెజిటెడ్ ఆఫీసర్స్ (టీఎన్జీవోస్) యూనియన్ హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షులు విక్రమ్ కుమార్,కార్యదర్శి కుర్రాడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో హైదరాబాద్ జిల్లాలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగుల కోసం ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రి సహకారంతో గర్భాశయ క్యాన్సర్ అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని అన్ని కేడర్లకు చెందిన వందలాది మంది మహిళా ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనేక మంది ఉద్యోగులకు ప్రాథమిక స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఎమ్ఎన్‌జే క్యాన్సర్ ఆసుపత్రి నుండి డా. సూర్యశ్రీ (ఆసుపత్రి తనిఖీలు,సేవలు, ప్రోగ్రామింగ్ ఆఫీసర్), డా.సౌజన్య, డా.స్వాతి,డా.సంకల్ప్ ఉద్యోగులకు క్యాన్సర్ ప్రారంభ లక్షణాలను గుర్తించడంపై వివరంగా వర్ణించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ నాన్-గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు మారెం జగదీశ్వర్,ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని (ముజీబ్), అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, కోశాధికారి ఎం. సత్యనారాయణ గౌడ్, డా.సూర్యశ్రీ, డిప్యూటీ డైరెక్టర్, ట్రెజరీస్ డిపార్ట్‌మెంట్ వసుంధర పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షులు విక్రమ్ కుమార్ మాట్లాడుతూ,గత మూడు సంవత్సరాలుగా యూనియన్ క్యాన్సర్ అవగాహన శిబిరాలను నిర్వహిస్తోందని తెలిపారు.మహిళా ఉద్యోగులు ఇంటి పనులు పూర్తి చేసుకుని కార్యాలయానికి వచ్చి, ఒత్తిడితో కూడిన పరిస్థితుల్లో పనిచేయడం వలన వైద్య పరీక్షలకు తగిన సమయాన్ని కేటాయించలేకపోతున్నారని,అందుకే యూనియన్ ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని పేర్కొన్నారు.శిబిరం నిర్వహణకు అనుమతినిచ్చి,పూర్తి సహాయ సహకారాలు అందించిన జగదీశ్వర్, డాక్టర్ ఎస్.ఎం. హుస్సేని (ముజీబ్)కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.డా. ఎస్.ఎం.హుస్సేని (ముజీబ్) మాట్లాడుతూ,మహిళా ఉద్యోగులలో క్యాన్సర్ కేసులు ఆందోళనకరమైన స్థాయిలో పెరుగుతున్నాయని, ఈ విషయంలో ఉద్యోగులందరూ అప్రమత్తంగా ఉండాలనిసూచించారు. ఉద్యోగుల సంక్షేమానికి టీఎన్జీఓస్ యూనియన్ కట్టుబడి ఉందని,భవిష్యత్తులో కూడా ఇలాంటి అవగాహన శిబిరాల నిర్వహణకు సహాయపడుతుందని పేర్కొన్నారు.మారెం జగదీశ్వర్ మాట్లాడుతూ, అవగాహన శిబిరాన్ని నిర్వహించిన జిల్లా యూనియన్‌ను అభినందించారు. మహిళా ఉద్యోగులు కుటుంబ బాధ్యతలను, కార్యాలయ పనిని సమర్థవంతంగా నిర్వహిస్తున్నందున వారి ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యత గురించి మాట్లాడారు.ఈ శిబిరాలు ఉద్యోగుల శ్రేయస్సు కోసమేనని, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా మహిళల్లో అనేక వ్యాధులను నివారించవచ్చని సూచించారు.ప్రభుత్వ ఉద్యోగులుగా మనం ఆరోగ్యంగా ఉంటేనే, ప్రజలకు సమర్థవంతంగా సేవ చేయగలమని చెప్పారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కె.ఆర్. రాజ్ కుమార్,జిల్లా కార్యవర్గ సభ్యులు గీత,ఖాలేద్ అహ్మద్, శంకర్,వైదిక్ శస్త్ర, శ్రీధర్,ముఖీం ఖురేషి, యూనియన్ (సిటీ) అధ్యక్షులు శ్రీకాంత్, కార్యదర్శి హరికృష్ణ, సెంట్రల్ యూనియన్ ప్రతినిధులు శైలజ, గీత,నాగిరెడ్డి, యూనిట్ అధ్యక్షులు, కార్యదర్శులు రాజు, నరేందర్,శ్రీదేవి, కుమారి సాహితి, కాంత కుమారి, మొహమ్మద్ వహీద్ తదితరులు పాల్గొన్నారు.

# నాగోల్ డివిజన్ అభివృద్ధికై ముందుంటా..

## -కార్పొరేటర్ చింతల అరుణ..




**ప్రజావినికిడి,(నాగోల్):**
నాగోల్ డివిజన్ అభివృద్ధి దిశగా మరో కీలకమైన ముందడుగు పడింది.డివిజన్ పరిధిలో మొత్తం రూ. 1 కోటి 3 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఐదు ముఖ్య అభివృద్ధి పనులకు మంగళవారం రోజు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది.ప్రజా సమస్యల పరిష్కారం, కాలనీలకు సౌకర్యాల కల్పనలో భాగంగా ఈ పనులు చేపట్టడం జరిగిందని అధికారులు తెలిపారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ హాజరై శంకుస్థాపన కార్యక్రమాలను ప్రారంభించారు.

**చేపట్టనున్న అభివృద్ధి పనుల వివరాలు**

జైపూరి కాలనీ పార్క్ 19.5 లక్షలు
కాలనీలోని పార్క్‌ను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేసేందుకు వాకింగ్ ట్రాక్,ఫెన్సింగ్, పెయింటింగ్ అలాగే ఆర్చి నిర్మాణ పనులు చేపడుతున్నారు. కాలనీ ప్రజలకు ఆరోగ్యవంతమైన పర్యావరణం కల్పించడమే లక్ష్యం.జైపూరి కాలనీ కమ్యూనిటీ హాల్ ?29.5 లక్షలుకాలనీ వాసుల సామూహిక కార్యక్రమాలు, సమావేశాలకు అనువుగా ఉండే కమ్యూనిటీ హాల్ అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. ఇది కాలనీలో ఉన్న సౌకర్యాల లోటును పూరించనుంది.చాణక్యపురి కాలనీ పెద్ద పార్క్ 21.5 లక్షలుఫెన్సింగ్,పెయింటింగ్ పనులతో పాటు పార్క్‌ను పూర్తిగా నవీకరిస్తున్నారు. పెద్దపార్క్ ప్రాంతం ప్రజలకు విశ్రాంతికి, వినోదానికి మరింత అనుకూలంగా మారనుంది.
చాణక్యపురి చిల్డ్రన్ పార్క్ 17 లక్షలు
పిల్లల ఆటల కోసం ప్రత్యేకంగా అభివృద్ధి చేస్తున్న ఈ పార్క్‌లో వాకింగ్ ట్రాక్, ఫెన్సింగ్, పెయింటింగ్ వంటి



పనులు చేపట్టనున్నారు.పిల్లల కోసం సురక్షిత, శుభ్రమైన వాతావరణం సృష్టించడమే లక్ష్యం.సౌత్ ఎండ్ పార్క్ చిల్డ్రన్ ,16 లక్షలు
ప్రాంతీయ చిన్నారుల వినోదానికి, అభివృద్ధికి అనువుగా పార్క్ ఏర్పాటు చేయబడుతోంది. ఫెన్సింగ్,పెయింటింగ్ వంటి పనులు త్వరితగతిన పూర్తి చేయనున్నారు.
అభివృద్ధి యాత్ర నిరంతరం కొనసాగుతుంది.
ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ,
1ప్రతి కాలనీకి అవసరమైన సౌకర్యాలు అందించేందుకు నేను ఎల్లప్పుడూ,కృషి చేస్తున్నాను.ప్రజలు కోరిన ప్రతీ అంశంపై త్వరితగతిన చర్యలు తీసుకుంటాం.ఈ అభివృద్ధి పనులు డివిజన్ అభివృద్ధిలో మరో మైలురాయిగా నిలుస్తాయి..అని తెలిపారు.ఈకార్యక్రమంలో జైపూరి కాలనీఅధ్యక్షులు శంకర్‌సభ్యులు సంతోష్, శివ,వేణు రాహుల్, వెంకట్ రెడ్డి,రాజు యాదవ్,చాణక్యపురి కాలనీఅధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డిసభ్యులు శ్రీధర్ బాబు, ఓం ప్రకాష్ యాదవ్, ప్రభాకర్ రెడ్డిసౌత్ ఎండ్ పార్క్ కాలనీ అధ్యక్షులు రమేష్ సభ్యులు రవీందర్ రెడ్డి,వెంకట్ రెడ్డి, శ్రీనివాస్‌బీజేపీ నాయకులు రావుల శ్రీనివాస్ గౌడ్,వినోద్ రెడ్డినూకల పద్మారెడ్డి, జక్క గీతా రెడ్డి, మునిందర్ నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# నోటీసులు ఇచ్చారు..

# కూల్చివేయకుండా వదిలేశారు..

## నిబంధనలు గాలికి వదిలేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు..

**కూల్చివేతలు చేయడంలో టౌన్ ప్లానింగ్ అధికారులు పూర్తిగా విఫలం..**

**నోటీసులు ఇచ్చి కూల్చివేతలు,సీజ్ చేయకుండా వదిలివేయడం లో అంతర్యమేమి.?**

**బిల్డర్లు,స్థానిక ప్రజాప్రతినిధులు టౌన్ ప్లానింగ్ అధికారులను లెక్కచేయడం లేదా.?**

**సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో జోరుగా అక్రమ అపార్ట్మెంట్ల కూల్చివేత్తలు ఎప్పుడు..?**





**ప్రజావినికిడి,(సికింద్రాబాద్):**
సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాల జోరు కొనసాగుతుంది. అధికారులను బిల్డర్లు భయాందోళనకు గురిచేస్తూ స్థానిక ప్రజాప్రతినిధుల మద్దతుతో జోరుగా అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఎన్ని ఫిర్యాదులు చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో బిల్డర్లు చేసే అక్రమ నిర్మాణాలకు రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధుల మద్దతు ఉందంటూ ఫిర్యాదుదారులను, అధికారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు బిల్డర్లు.. అధికారులు కూడా అవినీతికి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోకుండా వాళ్ల కు వత్తాసు పలుకుతున్న రాజకీయ నాయకుల ప్రజాప్రతినిధుల పేరు చెప్పి కాలక్షేపం చేయడం సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో సర్వసాధారణంగా మారింది..

### రహదారిపై అక్రమ కమర్షియల్ నిర్మాణం..

సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో రెండు,మూడు అంతస్తులకు అనుమతులు తీసుకొని అయిదారు అంతస్తులు నిర్మాణాలు చేయడం జోరుగా సాగుతున్నాయి. పక్కింటి నెంబర్ 12%-11-%1579 అక్రమ నిర్మాణం బౌద్ధ నగర్ డివిజన్ పరిధిలో రహదారిపై అక్రమ సెల్లార్ అక్రమ అంతస్తులతో కమర్షియల్ నిర్మాణం జరుగుతుంటే చర్యలు తీసుకోవలసిన అధికారులు స్థానిక కార్పొరేటర్ పేరు చెప్పి మౌనంగా ఉండడం పలు అనుమానాలు తావిస్తుంది. సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో కార్పొరేటర్లు అక్రమ నిర్మాణాల దందా జోరుగా చేస్తున్నారని ప్రతి అక్రమ నిర్మాణం వెనుక కార్పొరేటర్ హస్తము ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. కార్పొరేటర్లు ప్రజల సమస్యలు తీర్చడం పక్కనపెట్టి అక్రమ నిర్మానాలు చేయించి సొమ్ము చేసుకోవడమే ఆనయవాయితీగా పెట్టుకున్నారు.మరి ఇలాంటి అవినీతి కార్పొరేటర్ లను ఎందుకు ప్రజలు ఎన్నుకుంటున్నారో అర్థం కాని పరిస్థితి. ఇప్పటికైన సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు,డిప్యూటీ, జోనల్ కమిషనర్లు స్పందించి ఈ అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

### అక్రమ నిర్మాణాలు కట్టడి చేయడంలో అధికారులు పూర్తిగా విఫలం..

సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు, ఎసిపి పావని నిర్లక్ష్యం వహిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. బిల్డర్లకు పరోక్షంగా మద్దతు ఇస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ఫిర్యాదులు చేస్తే చర్యలు తీసుకోవడం లేదని కోర్టును ఆశ్రయిస్తే తప్ప అధికారులు స్పందించడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. మరి ప్రభుత్వాన్ని నియమ నిబంధనలు ఎందుకో అధికారులకే తెలియాలి.భవనాల అనుమతి పత్రాలను రిపోర్టర్లకు కూడా అధికారులు ఇవ్వకుండా తమ అవినీతిని కప్పిపుచ్చుకోవడం ఎంతవరకు సమంజసమని వాస్తవానికి ఏసీపీ పావని,డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు విధుల పట్ల నిబద్ధతతో ఉంటారు కానీ సికింద్రాబాద్ సర్కిల్ లో కార్పొరేటర్ల రాజకీయ నాయకుల వత్తిడితో అక్రమ నిర్మాణాల పై చర్యలు తీసుకోకుండా వెనకడుగు వేయడం జరుగుతుందన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కొంతమంది రాజకీయ నాయకులకు ప్రభుత్వ నిబంధనలపై ఏమాత్రం అవగాహన లేకుండా అధికారులపై ఒత్తిడి తీసుకురావడంతో చర్యలు తీసుకోవడానికి వెనుకడుగు వేస్తున్నారని స్థానికులు గుసగుసలాడుతున్నారు.ఏది ఏమైనా అధికారులు ప్రభుత్వ నిబంధనలను కఠినంగా అమలు చేయాలని రాజకీయ నాయకులు కొంతకాలం వరకే పరిమితం కాబట్టి వారిని పెద్దగా పట్టించుకోవలసిన అవసరం లేదని ప్రజలు పేర్కొంటున్నారు మరి దీనిపై సికింద్రాబాద్ సర్కిల్ అధికారులు ఎలా స్పందిస్తారో అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తారో లేక సీజ్ చేస్తారో వేచి చూడాలి.

# జాతీయ బీసీ జనసేన అధ్యక్షుడిగా కత్తి చంద్రశేఖరప్ప..

**జాతీయ బీసీ జనసేన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ అందజేసిన ఆర్.కృష్ణయ్య..**

**కత్తి చంద్ర శేఖరప్ప, స్రవంతి రాజ్ లను సన్మానించిన ఆర్ కృష్ణయ్య,అరుణ్ కుమార్..**







**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
ప్రపంచంలో జరిగిన విప్లవాత్మకమైన మార్పులు మేధావులతోనే సాధ్యమైందని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య అన్నారు.రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గానికి చెందిన కత్తి చంద్రశేఖర అప్ప, స్రవంతి లను మంగళవారం ఆర్ కృష్ణయ్య,అరుణ్ కుమార్ లు మర్యాదపూర్వకంగా సన్మానించారు. ఇటీవలే జాతీయ బీసీ జనసేన నూతన సంఘాన్ని ప్రకటించిన అనంతరం మంగళవారం రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి కావడంతో సంఘం సర్టిఫికెట్ను ఆర్ కృష్ణయ్య అరుణ్ కుమార్ చేతిలో మీదుగా కత్తి చంద్రశేఖర అప్ప, స్రవంతి లకు అందజేశారు.ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో బీసీ ఉద్యమం అత్యంత బలంగా ఉందని, రానున్న కాలం బీసీ రాజ్యమేనని వెల్లడించారు.బీసీ మేధావులు బలమైన ఉద్యమం చేపడితే పాలకులు దిగివచ్చి సమస్యలను తక్షణమే పరిష్కరిస్తానని పేర్కొన్నారు.బీసీలకు భిక్షం వద్దు, రాజ్యాంగబద్ధంగా రావాల్సిన హక్కులను కల్పించాలన్నారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు బీసీ నినాదం అత్యంత బలంగా (ఉందని, అందుకు రాజ్యాంగాన్ని సవరించి,ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు.పేద కులాలకు గౌరవం అధికారం ద్వారానే సాధ్యమౌతుందని పేర్కొన్నారు.
జాతీయ బీసీ జనసేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖర అప్ప మాట్లాడుతూ, జాతీయ బీసీ జనసేన ఏర్పాటుకు పూర్తిగా సహకరించిన జాతీయ అధ్యక్షులు..
ఆర్ కృష్ణయ్య అరుణ్ కుమార్ లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.బీసీలలో మంచి స్ఫూర్తిని రగిలించి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడతానని ఆర్ కృష్ణయ్య ఈ సందర్భంగా తెలిపారు.
బీసీ జనసేన మరో మహిళా నాయకురాలు స్రవంతి మాట్లాడుతూ, అనుకున్న విధంగా బీసీ జనసేన రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి కావడం ఆ సర్టిఫికెట్ను ఆర్ కృష్ణయ్య అరుణ్ కుమార్ చేతిలో మీదుగా అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఇదో గొప్ప విజయం అని ఆమె ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారి చేతుల మీదుగా సన్మానం అందుకోవడం కూడా సంతోషం నింపిందని అన్నారు.ఈ కార్యక్రమానికి జాతీయ బిసి సేన నాయకులు బోయ చెన్నయ్య స్రవంతిరాజ్ తదితరులు ఉన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి..

**ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో భేటీ..**





**ప్రజావినిసిడి,(షాద్ నగర్):**
బచావో బేటి పడావో కార్యక్రమము మంగళ వారం చించోడు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బాల్య వివాహాలు, మాదకద్రవ్యాల నిర్మూలన,అక్రమ రవాణా పై విద్యార్థుల అవగాహన కల్పించడం జరిగింది. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విద్యా అలాగే భద్రత ఆడపిల్లల ఎదుగుదలకు అవసరమని ప్రతి విద్యార్థిని బాధ్యతాయుతంగా ఉంటూ ఏదైనా సమస్య వచ్చినట్లయితే 1098 హెల్ప్ లైన్ కి సమాచారం అందించగలరని తెలియజేయడం జరిగింది.ఉన్నత విద్యను అభ్యసిస్తూ లక్ష్యాన్ని నెరవేర్చుకోవాలని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు బాల్యవివాహాలపై నాటకీకరణ,పాటలు , నృత్యం చేస్తూ అవగాహన కల్పించడం జరిగింది. నాటకీకరణ చేసిన విద్యార్థిని లకు బహుమతులు బహుకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో షీ టీం నరేష్ ఎస్ఐ,స్కూల్ ప్రిన్సిపల్ రసూల్ , ఉపాధ్యాయులు మంజుల,ఆశ్రిత ఎన్జీవో గీత,ఐసిపిఎస్ జ్యోతి,అంగన్వాడి టీచర్లు యాదమ్మ, చందన పుష్ప పాల్గొనడం జరిగింది.


# సింగర్ జుబీన్ గార్గ్‌ది ముమ్మాటికీ హత్యే

## అసెంబ్లీలో అసోం సిఎం బిస్వశర్మ వ్యాఖ్య

గౌహతి,**నవంబర్ 25 ప్రజావినికిడి,**
ప్రముఖ సింగర్ జుబీన్ గార్గ్ మరణంపై అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ సంచలన వ్యాఖ్యలు చేశారు. జుబీన్ గార్గ్ ప్రమాదవశాత్తూ చనిపోలేదని.. అతడిని హత్య చేశారంటూ అసెంబ్లీ వేదికగా సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో కూడా ఆయన మీడియా ముందు ఈ తరహా వ్యాఖ్యలు చేశారు. అయితే ఈ సారి శాసన సభ వేదికగా జుబీన్ మరణంపై సీఎం హిమంత ఈ సంచలన కామెంట్స్ చేయడం సర్వత్ర చర్చనీయాంశంగా మారింది. మంగళవారం అస్సాం అసెంబ్లీలో గార్గ్ మరణం గురించి చర్చించడానికి ప్రతిపక్షాలు వాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టాయి. ఈ సందర్భంగా సీఎం హిమంత బిస్వా శర్మ మాట్లాడుతూ.. జుబీన్ గార్గ్ ది ప్రమాదం కాదని, ఆయన్ను చంపేశారని ఆరోపించారు. మరోవైపు గార్గ్ మరణంపై దర్యాప్తు చేస్తున్న ఏకసభ్య కమిషన్ వాంగ్మూలాలు నమోదు చేయడానికి, సాక్ష్యాలను సమర్పించడానికి గడువును డిసెంబర్ 12 వరకు పొడిగించింది. గౌహతి హైకోర్టు సిట్టింగ్ జడ్జి జస్టిస్ సౌమిత్ర సైకియా నేతృత్వంలోని కమిషన్ నవంబర్ 3 నుంచి విచారణను ప్రారంభించింది. దీనికి సంబంధించిన నివేదికను సమర్పించే గడువు నవంబర్ 21తో ముగిసింది.

# నియోజకవర్గ అభివృద్దే లక్ష్యం: ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
మంగళవారం రోజు మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని జడ్జెస్ కాలనీ కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం అలాగే గణేష్ నగర్ కాలనీ సి.సి.రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గ పరిధిలో ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గ అభివృద్దే తన లక్ష్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి,మాజీ అధ్యక్షులు జగదీష్ యాదవ్,టంగుటూరి నాగరాజు,యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి,యస్దని,రుద్ర యాదగిరి,వెంకన్న పలు కాలనీ అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు,నాయకులు పాల్గొన్నారు.

# జెపి దర్గాలో శాంతి సమావేశం ఏర్పాటు చేసిన పోలీసులు..

## జేపీ దర్గా నిలయం సమస్యల వలయం..

జేపీ దర్గాలో నెలకొన్న సమస్యలపై పలు సలహాలు సూచనలు చేసిన శాంతి కమిటీ సభ్యులు..

వందల ఏళ్ల చరిత్ర ఉన్న పవిత్ర స్థలం ఎందుకు అభివృద్ధికి నోచుకోవడం లేదు..

కోట్ల రూపాయల ఆదాయం ఉన్న దర్గాకు పైసా ఖర్చు పెట్టడం లేదు..

దర్గాలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది..

జేపీ దర్గాలో పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేయాలి..గ్రామస్తుల వినతి..

టిప్పర్లు ఓవర్ లోడ్ వేసుకొని అతివేగంగా నడుపుతున్నారు..

వేగాన్ని నియంత్రించడానికి స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి..

దర్గాలో గంజాయి నియంత్రణపై పోలీసులు దృష్టి సారించాలి.. గ్రామస్తులు..

దర్గా అభివృద్ధితోపాటు సమస్యల పరిష్కారానికి స్థానికుల సహకారం ఎంతో అవసరం.. సీఐ నరసయ్య..

జేపీ దర్గా సమస్యలపై సానుకూలంగా స్పందించిన శంషాబాద్ ఏసిపి శ్రీకాంత్..



**ప్రజావినికిడి,(కొత్తూరు):**
జహంగీర్ పేట్ దర్గా ఉర్సు ఉత్సవాలను పురస్కరించుకొని మంగళవారం కొత్తూరు పోలీసుల ఆధ్వర్యంలో శాంతి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది అయితే వందల ఏండ్ల చరిత్ర..మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిన జహంగీర్ పీర్ దర్గాను..తెలంగాణ ప్రజలే కాక పొరుగు రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తారు. హిందూ,ముస్లిం అనే తేడా లేకుండా పెద్ద ఎత్తున వేలకొద్ది భక్తులు దర్గాకు వచ్చి తమ మొక్కులు చెల్లించుకుంటారు. ఎంతో ఘన చరిత్ర కలిగిన దర్గాగా..మత సామరస్యానికి చిహ్నంగా రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం ఇన్ములనర్వ గ్రామం పరిధిలో ఉన్న జేపీ దర్గాను చెప్పుకుంటారు.రాష్ట్ర రాజదానికి అతి సమీపంలో ఉన్న ఈ దర్గా ముస్లింల పవిత్రస్థలమైనప్పటికీ హిందువులే అధిక సంఖ్యలో దర్శించుకుంటారు. అందుకేమో ఈ దర్గాను మతసామరస్యానికి ప్రతీకగా భావిస్తారు. జనవరి వచ్చిందంటే చాలు షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ముస్లింలు హజ్రత్ జహంగీర్‌పీర్ (జేపీ) దర్గాలో ఉర్సు ఎప్పుడా అని ఎదురుచూస్తుంటారు. ప్రతి సంవత్సరం జరిగే ఉత్సవ ఉత్సవాలను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ప్రతి సంవత్సరం గ్రామస్తులు మత పెద్దలతో శాంతి సమావేశం ఏర్పాటు చేయడం ఆనవాయితీ ఈ శాంతి సమావేశంలో పలువురు గ్రామస్తులు స్థానిక నేతలు పాల్గొని సలహాలు సూచనలు చేశారు.ముఖ్యంగా దర్గాలో నెలకొన్న పలు సమస్యలపై కమిటీ దృష్టికి తీసుకువచ్చారు.కోట్ల రూపాయల ఆదాయం ఉన్న దర్గా మాత్రం అభివృద్ధికి నోచుకోవడం లేదని ఏళ్లు గడుస్తున్నా సమస్యలు పరిష్కారం కావడం లేదని






ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా దర్గాలో డ్రైనేజీ వ్యవస్థ గోరంగా ఉందని భారీ వర్షం పడినప్పుడు దర్గా మొత్తం జలమయమై భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అలాగే దర్గా ను దర్శించడానికి వచ్చిన భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించలేకపోతున్నారని మహిళలు చిన్నారులు స్నానాలు చేసి బట్టలు మార్చుకోవడానికి కూడా కనీసం స్నానాల గదులు లేకపోవడం శోచనీయమని అన్నారు.మంచినీటి వ్యవస్థ కూడా అస్తవ్యస్తంగా ఉందని అన్నారు దర్గాలో రోడ్లు సరిగా లేకపోవడం వల్ల భారీ వాహనాలు దర్గా ముందు నుంచే వెళ్తాయని ముఖ్యంగా టిప్పర్లు ఓవర్ లోడ్



తో అతివేగంగా వెళ్లడం వల్ల పలు ప్రమాదాలు సంభవించి ద్విచక్ర వాహనదారులు చనిపోయిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని అన్నారు. స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం వల్ల భారీ వాహనాలు అతివేగంగా నడుపుతున్నారని ఈ ప్రమాదాలను నియంత్రించాలంటే అలాగే దర్గాలో శాంతి భద్రతలపై దృష్టి సాధించాలంటే ఇక్కడ పోలీస్ ఔట్ పోస్ట్ ఏర్పాటు చేయాలని అన్నారు.దర్గాలో విచ్చలవిడిగా మందు అమ్మకాలు జరుగుతున్నాయని అలాగే గంజాయి నియంత్రణ పై దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆగీరు రవికుమార్, లంబాడి హక్కుల పోరాట సమితి రాజేష్ నాయక్,బిఆర్ఎస్ నాయకులు రవికుమార్ ముదిరాజ్, రవి నాయక్, మహమ్మద్ జిలాని మరియు స్థానిక నేతలతో పాటు గ్రామస్తులు పలువురు మత పెద్దలు పాల్గొన్నారు.

జెపి దర్గా శాంతి సమావేశంలో శంషాబాద్ ఏసిపి శ్రీకాంత్ మాట్లాడుతూ,దర్గా లో ఉన్న సమస్యల పరిష్కారానికి స్థానికులు అదేవిధంగా గ్రామస్తుల సహకారం ఎంతో అవసరమని శంషాబాద్ ఏసిపి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. సమస్యల పరిష్కారానికి అందరం కలిసి కృషి చేయాలని సమస్యను ముందుగా గుర్తిస్తే దానికి పోలీసులు ఎలాంటి పరిష్కారం చూయించాలి అనేది ఆలోచిస్తాం ఎందుకంటే సమస్య మీ దగ్గరే ఉంది పరిష్కారం కూడా మీ దగ్గరే ఉంది అని అన్నారు. అవసరం ఉంటేనే డయల్ 100 కు ఫోన్ చేయాలి కొంతమంది ఆకతాయిలు అవసరం ఉన్నా లేకపోయినా ఫోన్ చేస్తున్నారు. దానివల్ల అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి న్యాయం జరగడంలేదని అన్నారు.శాంతి సమావేశంలో లేవనెత్తిన పలు సమస్యల పరిష్కారానికి ఆయన సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేద్దామని అన్నారు.

---

# మహిళల ఆర్థిక సాధికారత..

# గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలోపేతం..

షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"

మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ..

మొత్తం 3వేల 215 సంఘాలకు రూ. 3 కోట్ల 48 లక్షల 68,500

షాద్ నగర్ మున్సిపల్ సమావేశ మందిరంలో రుణాల పంపిణీ కార్యక్రమం..

హాజరైన ఆర్డీవో సరిత,ఆయా మండలాల ఎంపీడీవోలు తహసీల్దారులు..







**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
ప్రభుత్వం గ్రామీణ మహిళా స్వయం సహాయక సంఘాలకు కోట్లాది రూపాయల వడ్డీలేని రుణాలను అందజేయడం ద్వారా
మహిళల ఆర్థిక సాధికారతకు దోహదపడతాయనీ, వ్యాపార విస్తరణ, స్వయం ఉపాధి పెంపుదలకు ఇది తోడ్పడుతుందనీ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుందనీ
షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ "వీర్లపల్లి శంకర్" అన్నారు.
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని స్థానిక మున్సిపల్ సమావేశ మందిరంలో మంగళవారం జరిగిన మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా షాద్ నగర్ ఆర్డీవో సరిత, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్,స్థానిక తహసిల్దార్ నాగయ్య, కేశంపేట,కొత్తూరు, కొందుర్గు,నందిగామ, చౌదరి గూడ మండలాల నుండి ఎంపీడీవోలు,
ఆ శాఖలకు సంబంధించిన అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా
మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ నిమిత్తం షాద్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా
మొత్తం 3,215 సంఘాలకు గాను రూ. 3 కోట్ల 48 లక్షల 68,500 చెక్కును స్వయం సహాయక



బృందాలకు అందజేశారు.
తెలంగాణలో గ్రామీణ మహిళా స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం ఎంతో పెద్దపీట వేస్తుందని అన్నారు.మహిళల ఆర్థిక సాధికారతను లక్ష్యంగా చేసుకుని, రాష్ట్ర ప్రభుత్వం తాజాగా రూ.304 కోట్ల వడ్డీ లేని రుణాలను రాష్ట్రవ్యాప్తంగా విడుదల చేసిందన్నారు.ఈ నిధులను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 3,57,098 గ్రామీణ మహిళా సంఘాల ఖాతాల్లో జమ చేశారనీ ఆనందం వ్యక్తం చేశారు.ఇందులో భాగంగానే షాద్ నగర్ లో కూడా పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలను అందించడం జరుగుతుందని అన్నారు.
మహిళా సంఘాలపై వడ్డీల భారం లేకుండా ఉండేందుకు ప్రభుత్వమే ఆ వడ్డీలను క్రమం తప్పకుండా చెల్లిస్తోందని తెలిపారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి, ప్రతీయేటా రూ.25 వేల కోట్లు తగ్గకుండా బ్యాంకు లింకేజీ రుణాలు అందించడానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.తమ ప్రజా ప్రభుత్వం మహిళల సాధికారత కోసం అనేక పథకాలను ప్రారంభించిందని, మహిళా సంఘాల ఆర్థిక స్థిరత్వాన్ని పెంచడమే లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు.
గత ప్రభుత్వం మహిళా సంఘాల విషయంలో నిర్లక్ష్యం వహించిందని తీవ్రంగా విమర్శించారు."గత ప్రభుత్వం మహిళా సంఘాలకు దాదాపు రూ.3,500 కోట్ల వడ్డీలను ఎగవేసిందనీ అంతేకాకుండా అక్కాచెల్లెమ్మల కష్టార్జితమైన అభయహస్తం నిధులను సైతం గత ప్రభుత్వం కాజేసిందన్నారు.కానీ మా ప్రభుత్వం మహిళల చెల్లింపులను సకాలంలో అందిస్తూ, వారికి పూర్తి భరోసా కల్పిస్తోంది" అని ఎమ్మెల్యే శంకర్ మీడియాతో అన్నారు.

### దోచుకున్నారు.. దాచుకున్నారు

గత బిఆర్ఎస్ ప్రభుత్వం మహిళలకు అండగా నిలబడలేదని వారికి కేటాయించిన నిధులను అనేకంగా దోచుకుని దాచుకున్నారని ఎమ్మెల్యే శంకర్ ఈ సందర్భంగా విమర్శలు చేశారు.కేసిఆర్ కుటుంబ సభ్యురాలు ఆయన కూతురే స్వయంగా బిఆర్ఎస్ దోపిడీ గురించి వివరిస్తుందని ఈ విషయాలను మహిళలు గ్రహించాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. స్వయంగా కవితని వారి అవినీతి అక్రమాల గురించి మహిళ శక్తి స్వరూపంలో




చెబుతుందని ఇంతకన్నా గత ప్రభుత్వం చేసిన అవినీతి గురించి ఇంకా ఎవరు చెబితే నమ్ముతారని అన్నారు. వారి అక్రమాల గురించి తెలిసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించిన మహిళలకు వారి రుణం తీర్చుకునేందుకు నేడు ఈ రుణాలు అందజేయడం జరుగుతుందని అన్నారు. మహిళలకు హార్దికచేయుటను అందిస్తామని అన్నారు.

### షాద్ నగర్ నియోజకవర్గంలో రుణాల పంపిణీ వివరాలు

షాద్ నగర్ నియోజకవర్గంలో మొత్తం 3215 గ్రూపులకు గాను మూడు కోట్ల 58 లక్షల 68 వేల ఐదు వందల రూపాయలు మంజూరైనట్లు ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఇందులో చౌదరి గూడ మండలానికి 47 లక్షల 429,అదేవిధంగా ఫరూక్ నగర్ మండలానికి 1 కోటి 31,766 రూపాయలు, కేశంపేట మండలానికి 78 లక్షల 97,571 రూపాయలు,కొందుర్గు మండలానికి 45 లక్షల 53,602 రూపాయలు, కొత్తూరు మండలానికి 34 లక్షల 91,024 రూపాయలు, నందిగామ మండలానికి 41 లక్షల 14,108 రూపాయలను వడ్డీ లేని రుణాల రూపంలో విడుదల చేసినట్లు తెలిపారు.

# ఓటమి లాంఛనమే..

**చేతులెత్తేసిన టీమిండియా**

**రెండో ఇన్నింగ్స్ లోనూ అదే తడబాటు**

**27 పరుగులకే 2 వికెట్లు సమర్పణ**

**భారత్ ముందు 549 పరుగుల భారీ లక్ష్యం**

**260/5 స్కోర్ వద్ద రెండో ఇన్నింగ్స్ డిక్లేర్**

**522 పరుగుల వెనుకంజలో టీమిండియా**

**విజయానికి 8 వికెట్ల దూరంలో సౌతాఫ్రికా**

సౌతాఫ్రికాతో రెండో టెస్ట్‌లో టీమిండియా చేతులెత్తేసింది. 549 పరుగుల భారీ లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన టీమిండియా నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి 15.5 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 27 పరుగులు చేసింది. ఓపెనర్లు యశస్వి జైస్వాల్(13), కేఎల్ రాహుల్(6) దారుణంగా విఫలమయ్యారు. నైట్‌వాచ్‌మన్‌గా కుల్దీప్ యాదవ్(2 బ్యాటింగ్) బ్యాటింగ్‌కు రాగా.. సాయి సుదర్శన్(2 నాటౌట్)మరో వికెట్ పడకుండా ఆటను ముగించాడు. ప్రస్తుతం భారత్ 522 పరుగుల వెనుకంజలో ఉంది. ఈ మ్యాచ్‌లో భారత్ ఓటమిని తప్పించుకోవాలంటే ఆఖరి రోజైన బుధవారం మొత్తం బ్యాటింగ్ చేయాలి. లేదంటే టీమిండియా ఘోర పరాజయం తప్పదు. సౌతాఫ్రికా విజయానికి 8 వికెట్లు కావాలి. ప్రస్తుతం సౌతాఫ్రికా బౌలర్లు ఉన్న ఫామ్ నేపథ్యంలో భారత ఓటమి పెద్ద కష్టమేం కాదనిపిస్తోంది. ఇప్పటికే పిచ్‌పై పగుళ్లు ఏర్పడి స్పిన్నర్లకు అడ్వాంటేజ్‌గా మారింది. ఆఖరి రోజు పిచ్ స్పిన్నర్లకు మరింత అనుకూలంగా మారనుంది.అంతకుముందు 26/0 ఓవర్‌నైట్ స్కోర్‌తో నాలుగో రోజు ఆటను ప్రారంభించిన సౌతాఫ్రికా 78.3 ఓవర్లలో 260/5 స్కోర్ వద్ద రెండో ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. దాంతో తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం 288 పరుగులు కలుపుకొని మొత్తం 548 పరుగుల ఆధిక్యం సాధించింది. సఫారీ బ్యాటర్లలో ట్రిస్టన్ స్టబ్స్(180 బంతుల్లో 9 ఫోర్లు, సిక్స్‌తో 94) తృటిలో సెంచరీ చేజార్చుకోగా.. టోనీ డీ జోర్జీ(68 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 49) హాఫ్ సెంచరీ మిస్ చేసుకున్నాడు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా ఒక్కడే(4/62) నాలుగు వికెట్లు తీయగా.. వాషింగ్టన్ సుందర్(1/67) ఒక వికెట్ పడగొట్టాడు. ఈ మ్యాచ్‌లో ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 489 పరుగుల భారీ స్కోర్ చేసింది. సెనరన్ ముత్తుసామి(206 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్స్‌లతో 109) సెంచరీ సాధించగా.. మార్కో జాన్సెన్(91 బంతుల్లో 6 ఫోర్లు, 7 సిక్సర్లతో 93) తృటిలో శతకాన్ని చేజార్చుకున్నాడు.అనంతరం భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 201 పరుగులకే ఆలౌటైంది. యశస్వి జైస్వాల్(58), వాషింగ్టన్ సుందర్(48) మినహా మరే బ్యాటర్ రాణించలేదు. మార్కో జాన్సెన్ 6 వికెట్లతో భారత్ పతనాన్ని శాసించాడు. ఈ మ్యాచ్‌లో భారత్ ఓటమి తప్పించుకోవాలంటే ఈ రోజు మిగిలిన 20 ఓవర్లతో పాటు ఆఖరి రోజు పూర్తిగా బ్యాటింగ్ చేయాలి. లేదంటే ఘోర పరాజయాన్ని భారత్ మూటగట్టుకుంటుంది. ఇప్పటికే ఈ సిరీస్‌లో సౌతాఫ్రికా 1-0తో ఆధిక్యంలో ఉంది. ఈ మ్యాచ్ డ్రా అయినా సిరీస్‌ను ఆ జట్టే



కైవసం చేసుకుంటుంది. ఈ క్రమంలోనే భారత జట్టుపై నెటిజన్లు విమర్శలు గుప్పిస్తున్నారు. 549 పరుగుల భారీ లక్ష్యాన్ని చూసి ఈ మ్యాచ్ గెలిచినట్టేనని నిట్టూరుస్తున్నారు. టెస్ట్‌ల్లో టీమిండియా మరో ఘోర పరాజయం తప్పేలా లేదని అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ సిరీస్‌లో టీమిండియా టాప్ ఆర్డర్ నుంచి మిడిల్ ఆర్డర్ వరకు దారుణంగా విఫలమైంది. సీనియర్ ఆటగాళ్లు కూడా పరుగులు చేయడానికి చాలా ఇబ్బంది పడుతున్నారు. కేఎల్ రాహుల్ అత్యధిక స్కోరు కేవలం 39 పరుగులు కాగా, రిషభ్ పంత్, రవీంద్ర జడేజా ఇద్దరి అత్యధిక స్కోరు కూడా 27 పరుగులే. ధ్రువ్ జురెల్ అయితే ఒక్క ఇన్నింగ్స్‌లో కూడా 20 పరుగుల మార్కును దాటలేకపోయాడు. అయితే ఈ సిరీస్‌లో భారత్ తరపున అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్ వాషింగ్టన్ సుందర్. మూడు ఇన్నింగ్స్‌లలో కలిపి 108 పరుగులు (అత్యధికం 48) చేశాడు. సుందర్ ఒక్కడే 100 పరుగుల మార్కును దాటగా, మిగతా స్టార్ బ్యాట్స్‌మెన్‌లు ఎవరూ వంద పరుగులు కూడా చేయలేకపోయారు.భారత బ్యాట్స్‌మెన్‌లకు సెంచరీ సాధించడం ఈ సిరీస్‌లో ఒక కలగా మారింది. టీమిండియాకు ఇప్పుడు గౌహతి టెస్టులో నాలుగో, ఆఖరి ఇన్నింగ్స్‌లో మాత్రమే బ్యాటింగ్ చేసే అవకాశం ఉంది. ఒకవేళ ఈ చివరి ఇన్నింగ్స్‌లో కూడా ఏ ఒక్క భారత బ్యాట్స్‌మెన్ సెంచరీ చేయలేకపోతే, అది ఒక చెత్త రికార్డుగా నమోదవుతుంది. గత 30 సంవత్సరాలలో భారత గడ్డపై జరిగిన టెస్ట్ సిరీస్‌లలో, టీమిండియా తరఫున కనీసం ఒక్క సెంచరీ కూడా నమోదు కాని సందర్భం మొదటిసారి అవుతుంది. ఈ రికార్డును తప్పిం చుకోవాలంటే ఆఖరి ఇన్నింగ్స్‌లో కనీసం ఒక బ్యాట్స్‌మెన్ అయి నా సెంచరీ చేయాల్సి ఉంటుంది.సంక్షిప్త స్కోర్లు..సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్ 489 ఆలౌట్ భారత్ తొలి ఇన్నింగ్స్ 201 ఆలౌట్ సౌతాఫ్రికా రెండో ఇన్నింగ్స్ 260/5 డిక్లేర్డ్ భారత్ రెండో ఇన్నింగ్స్ 27/2

# స్మృతి మంధాన పెళ్లి వాయిదాపై రూమర్స్



స్మృతి మంధాన, పలాశ్‌ముచ్చల్ ల వివాహంలో ట్విస్ట్ ల మీద ట్విస్ట్ లు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా వీరి పెళ్లి వాయిదాపై అనేక రూమర్స్ నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. ముందుగా అనుకున్నట్లు నవంబర్ 23న వీరి పెళ్లి మహారాష్ట్రలోకి సాంగ్లీలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. ప్రీవెడ్డింగ్ షూట్ లో స్మృతి మంధాన, పలాశ్‌ముచ్చల్ ఫుల్ జోష్ గా డ్యాన్స్ లు చేశారు. ఒకరి మెడలో మరోకరు పూల మాలలు కూడా వేసుకున్నారు. మరికొన్ని గంటల్లో పెళ్లి వేడుక జరుగనుంది. ఇంతలో స్మృతి మంధాన తండ్రి శ్రీనివాస్ కు గుండెపోటు రావడంతో వెంటనే ఆస్పత్రికి తరలించారు. ఆ తర్వాత పెళ్లిని వాయిదా వేస్తున్నట్లు స్మృతి మంధాన కుటుంబ సభ్యులు ప్రకటించారు. మరుసటి రోజు పలాష్ ముచ్చల్ అస్వస్థతకు గురయ్యి వెంటనే కోలుకున్నాడు. ఆ తర్వాత స్మృతి మంధాన తన ఇన్ స్టాలోని వెడ్డింగ్, నిశ్చితార్థంకు సంబంధించిన అన్నిఫోటోలు, వీడియోలను డిలీట్ చేసింది. ఈ క్రమంలో అసలు వీరి మధ్య ఏంజరుగుతుందో అని నెట్టింట అనేక రూమర్స్ వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. స్మృతి మంధాన ను.. పలాష్ చీటింగ్ కూడా చేశాడని వార్తలు తెరమీదకు వచ్చాయి. ఈ నేపథ్యంలో పలాశ్ ముచ్చల్ సోదరి, సింగర్ పలాక్ ముచ్చల్ తన ఇన్ స్టా వేదికగా వివరణ ఇచ్చారు.స్మృతి మంధాన తండ్రి శ్రీనివాస్ మంధాన అనారోగ్యానికి గురవడంతో ప్రస్తుతానికి స్మృతి, పలాశ్ ల వివాహం నిలిచిపోయిందని తెలిపారు. ప్రస్తుతం రెండు కుటుంబాలుకూడా ఒత్తిడిలో ఉన్నాయని.. ఈ సున్నితమైన పరిస్థితిలో ఇరు కుటుంబాల గోప్యతను గౌరవించాలంటూ, తొందరలోనే అన్ని సమస్యలు పరిష్కరం అవుతాయని ఇన్ స్టాలో పోస్టు పెట్టారు. మరోవైపు వీరి పెళ్లిపై ప్రస్తుతం బిగ్ సస్పెన్స్ నెలకొంది. మొత్తంగా స్మృతి మంధాన, పలాశ్‌ముచ్చల్ ల ఎపిసోడ్ సోషల్ మీడియాలో ట్రెండింగ్ గా మారింది.

# రోహిత్, కోహ్లీ 2027 వరల్డ్ కప్ ఆడాలి

**• సౌతాఫ్రికా లెజెండరీ ఫీల్డర్ జాంటీ రోడ్స్**

ఇండియా సీనియర్ స్టార్స్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల భవిష్యత్తుపై ఇప్పుడు క్రికెట్ ప్రపంచంలో పెద్ద చర్చ జరుగుతోంది. 2027 వన్డే వరల్డ్‌కప్ నాటికి వీరిద్దరూ జట్టులో ఉంటారా లేక మేనేజ్‌మెంట్ తప్పిస్తుందా అనే సందేహాలు అందరిలోనూ ఉన్నాయి. ఈ నేపథ్యంలో సౌతాఫ్రికా లెజెండరీ ఫీల్డర్ జాంటీ రోడ్స్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. రోహిత్, కోహ్లీ ఇద్దరూ 2027 వరల్డ్ కప్ ఆడాలని, వారి అవసరం టీమ్‌ఇండియాకు చాలా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ క్రమంలో మాజీ క్రికెటర్లు సచిన్, ధోనీ పేర్లను ప్రస్తావించారు. రోహిత్, కోహ్లీకు ఉన్న అనుభవం, మానసిక దృఢత్వం వెలకట్టలేనివని జాంటీ అన్నారు. “వరల్డ్‌కప్ లాంటి మెగా టోర్నీల్లో కేవలం టాలెంట్ ఉంటే సరిపోదు, ఒత్తిడిని తట్టుకునే మానసిక శక్తి కావాలి. అది వీరిద్దరి దగ్గర పుష్కలంగా ఉంది. అందుకే 2027 వరల్డ్ కప్‌లో వీరు ఆడాలని నేను కోరుకుంటున్నాను” అని రోడ్స్ చెప్పుకొచ్చారు. యువ ఆటగాళ్లు ఎంతమంది ఉన్నా, ఇటువంటి భారీ ఈవెంట్లలో సీనియర్ల పాత్రే కీలకమని ఆయన విశ్లేషించారు.రిటైర్మెంట్ ఎప్పుడు తీసుకోవాలి అనే ప్రశ్నపై స్పందిస్తూ రోడ్స్ ఆసక్తికరమైన ఉదాహరణలు ఇచ్చారు. “గతంలో సచిన్ తెందూల్కర్, ఎంఎస్ ధోనీ విషయంలోనూ ఇలాంటి ప్రశ్నలే వచ్చాయి. ఎప్పుడు రిటైర్ అవ్వాలి ఎప్పుడు ఆడాలి అనేది పూర్తిగా వాళ్ల ఇష్టం. వాళ్లు పరుగులు చేస్తున్నంత కాలం, ఫిట్‌గా ఉన్నంత కాలం వాళ్లను జట్టులో సెలెక్ట్ చేయాల్సిందే. అనుభవం అనేది మార్కెట్లో దొరికే వస్తువు కాదు” అని రోడ్స్ గట్టిగా సమాధానం ఇచ్చారు. రోహిత్, కోహ్లీ ఇంకా పరుగులు సాధిస్తున్నారని, వారిని పక్కన పెట్టాల్సిన అవసరం లేదని ఆయన అభిప్రాయపడ్డారు.ఇక రోహిత్, కోహ్లీ కెరీర్ విషయానికి వస్తే, 2025 మే నెలలో వీరిద్దరూ టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించి అందరికీ షాక్ ఇచ్చారు. ఇంగ్లాండ్‌తో జరగాల్సిన ప్రతిష్ఠాత్మక ‘ఆండర్సన్ తెందూల్కర్ ట్రోఫీ 2025’కి ముందే వీరు సుదీర్ఘ ఫార్మాట్ నుంచి తప్పుకున్నారు. ప్రస్తుతం వీరిద్దరూ వన్డే ఫార్మాట్‌లో మాత్రమే దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వన్డేలపైనే పూర్తిగా దృష్టి సారించి, 2027 వరల్డ్ కప్ ఆడాలనే కసి వీరిలో కనిపిస్తోంది.మరోవైపు, టీమ్‌ఇండియా మేనేజ్‌మెంట్ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆస్ట్రేలియా సిరీస్‌కు ముందే రోహిత్ శర్మను వన్డే కెప్టెన్సీ నుంచి తప్పించి, యువ సంచలనం శుభ్‌మన్ గిల్‌కు పగ్గాలు అప్పగించింది.



రోహిత్ ఇప్పుడు ఒక బ్యాటర్‌గా మాత్రమే జట్టులో కొనసాగుతున్నారు. కెప్టెన్సీ భారం లేకపోవడంతో రోహిత్ మరింత స్వేచ్ఛగా బ్యాటింగ్ చేస్తాడని, ఇది 2027 వరల్డ్ కప్ మిషన్‌కు ప్లస్ అవుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. మొత్తానికి జాంటీ రోడ్స్ వ్యాఖ్యలు రోహిత్, కోహ్లీ అభిమానుల్లో కొత్త జోష్ నింపాయి. మరి విరాట్, రోహిత్ ఫ్యూచర్‌పై మేనేజ్‌మెంట్ ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందో చూడాలి.

# జాసన్ రాయ్ సత్తా చాటాడు



ప్రపంచంలోనే రిచ్చెస్ట్ క్రికెట్ లీగ్ అంటేనే ఠక్కున మైండ్‌లోకి వచ్చేది ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్). ఈ లీగ్‌లో ఆడాలని ప్రతీ విదేశీ ప్లేయర్ ఉవ్విళ్ళూరుతుంటారు. అయితే ఇంగ్లాండ్ ప్లేయర్స్ మాత్రం కొంచెం డిఫరెంట్. తమ దేశానికే ప్రాతినిధ్యం ఇస్తామని.. అదే మా ఫస్ట్ ప్రయారిటీ అంటూ వేలంలో అమ్ముడుపోయినా లీగ్ నుంచి అర్ధంగా వైదొలుగుతుంటారు. ఆ కోవకు చెందిన ప్లేయర్ ఇంగ్లాండ్ మాజీ ఓపెనర్ జాసన్ రాయ్. ప్రస్తుతం ఐపీఎల్‌లో జాసన్ రాయ్‌పై రెండేళ్ల బ్యాన్ ఉంది. అయితే మనోడు విదేశీ లీగ్స్‌లో మాత్రం తన సత్తా చాటుతున్నాడు. ప్రస్తుతం అబుదాబీ వేదికగా టీ10 లీగ్ జరుగుతోంది. ఇందులో జాసన్ రాయ్ రాయల్ చాంప్స్ తరపున బరిలోకి దిగాడు. అంతేకాదు ఆ జట్టుకు సారధ్య బాధ్యతలు కూడా చేపట్టాడు. పలు మ్యాచ్‌లలో కెప్టెన్ ఇన్నింగ్స్‌లు ఆడాడు గానీ.. తన జట్టుకు విజయాలు అందించడంలో విఫలమయ్యాడు. మొత్తంగా ఇప్పటివరకు ఆడిన 4 మ్యాచ్‌లలో 9 ఫోర్లు, 5 సిక్సర్లతో 96 పరుగులు చేశాడు. ఈ సమయంలో అతడి స్ట్రైక్ రేటు 162.71గా ఉంది. ఈ విధ్వంసకర ఓపెనర్ బ్యాట్‌తో తన ప్రతాపం చూపించినా.. కెప్టెన్‌గా విఫలమయ్యాడు. రాయల్ చాంప్స్ ఆడిన 4 మ్యాచ్‌లలో అన్నింటా ఓడిపోయి.. పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానంలో నిలిచింది. కాగా, జాసన్ రాయ్ గతంలో ఢిల్లీ క్యాపిటల్స్‌కు ప్రాతినిధ్యం వహించిన సంగతి తెలిసిందే.

# నిఖిల్ చౌదరి అద్భుతమైన సెంచరీ



ఏ దేశంలోనైనా పలువురు క్రికెటర్లు.. ఆ దేశ క్రికెట్ బోర్డు తమకు ఛాన్స్‌లు ఇవ్వకపోతే.. విదేశీ జట్ల తరపున బరిలోకి దిగుతుంటారు. మన భారత ఆటగాళ్లు అయితే కోకొల్లలు. గతంలో టీమిండియా దిగ్గజ ఆటగాళ్లు పలువురు విదేశీ టోర్నమెంట్లలో తమ సత్తా చాటిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా డొమెస్టిక్ క్రికెట్ టోర్నీలలో చాలామంది భారత ఆటగాళ్లు అద్భుతంగా రాణించారు. ఆ కోవకు చెందిన ఓ ప్లేయర్ గురించి ఇప్పుడు మాట్లాడుకుందామా.. అనుకోకుండా విదేశాలకు వెళ్లిన అతడు అక్కడే చిక్కుకుని స్థిరపడిపోయాడు. మరి అతడెవరో కాదు.. నిఖిల్ చౌదరి.2016-17 మధ్య పంజాబ్ కింగ్స్‌కు ప్రాతినిధ్యం వహించిన ఈ రైట్ హ్యాండ్ బ్యాట్స్‌మెన్.. ఇప్పుడు ఆస్ట్రేలియాలో డొమెస్టిక్ టోర్నమెంట్లు ఆడుతున్నాడు. అక్కడ అతడు అటు బంతితో.. ఇటు బ్యాట్‌తో ప్రత్యర్థులను ఊచకోత కోశాడు. ప్రస్తుతం ఆస్ట్రేలియా డొమెస్టిక్ టోర్నమెంట్ షెఫీల్డ్ షీల్డ్ ట్రోఫీ 2025-26 జరుగుతోంది. ఈ టోర్నీ 13వ మ్యాచ్‌లో న్యూసౌత్ వేల్స్, టాస్మానియా జట్లు తలపడుతున్నాయి. ఇందులో టాస్మానియా జట్టు తరపున బరిలోకి దిగిన నిఖిల్ చౌదరి అద్భుతమైన సెంచరీ సాధించడమే కాకుండా.. మొత్తంగా 163(9 ఫోర్లు, 5 సిక్సర్లు) పరుగుల భారీ స్కోర్ సాధించి.. ఆ టోర్నీలో సెంచరీ సాధించిన భారత బ్యాటర్‌గా రికార్డుల్లోకి ఎక్కాడు. నిఖిల్ విధ్వంసంతో టాస్మానియా జట్టు 8 వికెట్ల నష్టానికి 623 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఆ జట్టులో టిమ్ వార్డ్(119), జెవెల్(102) రాణించారు. అటు బ్యాట్‌తోనే కాదు.. ఇటు బంతితోనూ అదరగొట్టాడు నిఖిల్ చౌదరీ. ఇక్కడ ఆసక్తికర విషయమేమిటంటే.. కోవిడ్ సమయంలో టూరిస్ట్ విసా మీద ఆస్ట్రేలియా వెళ్లిన నిఖిల్ చౌదరీ.. తిరిగి రాలేక అక్కడే చిక్కుకుపోయాడు. బ్రతుకుతెరువు కోసం అక్కడే పనులు చేస్తూ.. అలాగే క్లబ్ క్రికెట్ ఆడుతూ ఉండిపోయాడు. ఇక అతడి ఆటతీరు చూసిన ఓ కోచ్.. ఆపై హబర్ట్ హర్రికేన్స్ జట్టులో చేరాడు.

# పంత్‌పై రవిచంద్రన్ అశ్విన్ విమర్శలు

టీమిండియా తాత్కలిక టెస్ట్ కెప్టెన్ రిషభ్ పంత్‌పై మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ విమర్శలు గుప్పించాడు. సౌతాఫ్రికాతో రెండో టెస్ట్‌లో ఆటగాళ్ల కన్నా ముందే రిషభ్ పంత్ చేతులెత్తేసాడని తెలిపాడు. నాలుగో రోజు సౌతాఫ్రికా బ్యాటింగ్‌ను ఉద్దేశించి అశ్విన్ ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టాడు.'రెండో ఇన్నింగ్స్‌లో పుంజుకుంటామనే ఆశ నాకు ఉంది. కానీ మైదానంలో ఆటగాళ్ల బాడీ లాంగ్వేజ్ తీవ్ర బాధకు గురి చేస్తోంది.'అని గుండె పగిలే ఎమోజీతో కెప్టెన్ రిషభ్ పంత్ ఫొటో పెట్టాడు. ముందుండి నడిపించాల్సిన కెప్టెన్ రిషభ్ పంతే భుజాలు దిగేసాడనే విషయాన్ని అశ్విన్ తెలియజేశాడు.ఈ మ్యాచ్‌లో భారత్ ఓటమి ముంగిట నిలిచింది. 549 పరుగుల భారీ లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన టీమిండియా నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి 15.5 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 27 పరుగులు చేసింది. ఓపెనర్లు యశస్వి జైస్వాల్(13), కేఎల్ రాహుల్(6) దారుణంగా విఫలమయ్యారు. నైట్‌వాచ్‌మన్‌గా కుల్దీప్ యాదవ్(2 బ్యాటింగ్) బ్యాటింగ్‌కు రాగా.. సాయి సుదర్శన్(2 నాటౌట్)మరో వికెట్ పడకుండా ఆటను ముగించాడు. ప్రస్తుతం భారత్ 522 పరుగుల వెనుకంజలో ఉంది. ఈ మ్యాచ్‌లో భారత్ ఓటమిని తప్పించుకోవాలంటే ఆఖరి రోజైన బుధవారం మొత్తం బ్యాటింగ్ చేయాలి. లేదంటే టీమిండియా ఘోర పరాజయం తప్పదు. సౌతాఫ్రికా విజయానికి 8 వికెట్లు కావాలి. ప్రస్తుతం సౌతాఫ్రికా బౌలర్లు ఉన్న ఫామ్ నేపథ్యంలో భారత ఓటమి పెద్ద కష్టమేం కాదనిపిస్తోంది. ఇప్పటికే పిచ్‌పై పగుళ్లు ఏర్పడి స్పిన్నర్లకు అడ్వాంటేజ్‌గా మారింది. ఆఖరి రోజు పిచ్ స్పిన్నర్లకు మరింత అనుకూలంగా మారనుంది. అంతకుముందు 26/0 ఓవర్‌నైట్ స్కోర్‌తో నాలుగో రోజు ఆటను ప్రారంభించిన సౌతాఫ్రికా 78.3 ఓవర్లలో 260/5 స్కోర్ వద్ద రెండో ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక





# భాగ్యశ్రీతో డేటింగ్ అంతా ఉత్తిదే

## కొట్టిపడేసిన హీరో రామ్

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా భాగ్యశ్రీ హీరోయిన్ జంటగా వస్తున్న మూవీ ఆంధ్రాకింగ్ తాలూకా నవంబర్ 27న రిలీజ్ కాబోతోంది. అయితే ఈ సినిమా మొదలైనప్పటి నుంచి రామ్, భాగ్య శ్రీ డేటింగ్ లో ఉన్నారంటూ ఓ రేంజ్ లో రూమర్లు వస్తున్నాయి. ఇద్దరూ ప్రైవేట్ గా కలుసుకుంటున్నారని.. విదేశాలకు టూర్లకు వెళ్తున్నారంటూ రకరకాల రూమర్లు వస్తూనే ఉన్నాయి. ఇక మూవీ రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటం తో వరుస ప్రమోషన్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రామ్.. దీనిపై క్లారిటీ ఇచ్చారు. డేటింగ్ రూమర్లు అన్నీ ఫేక్ అంటూ కొట్టి పారేశాడు. భాగ్య శ్రీ తనకు మంచి ఫ్రెండ్ అని క్లారిటీ ఇచ్చాడు. ఈ సినిమా కోసం నేను స్వయంగా ఓ లవ్ సాంగ్ రాశాను. అప్పటి నుంచి మా ఇద్దరి మధ్య ఏదో ఉందని అంతా అనుకుంటున్నారు. భాగ్య శ్రీపై ఇంట్రెస్ట్ లేకుండా ఇంత మంచి సాంగ్ రాయడు కదా అని అంతా అనుకుంటున్నారు. కానీ భాగ్యశ్రీని మా సినిమా కోసం తీసుకోక ముందే ఆ పాట రాశాను. సినిమాలోని హీరో, హీరోయిన్ పాత్రల మధ్య అంత మంచి బాండింగ్ ఉంటుంది కాబట్టే ఆ పాట బాగా వచ్చింది. అంతకు మించి మా మధ్య ఏమీ లేదు. భాగ్య శ్రీ మంచి యాక్టర్ అంటూ చెప్పాడు రామ్. భాగ్య శ్రీ కూడా ఇదే విషయంపై స్పందిస్తూ.. రామ్ తనకు మంచి ఫ్రెండ్ మాత్రమే అని తెలిపింది. రజనీకాంత్ అంటే నాకు చాలా ఇష్టం. చిన్నప్పటి నుంచి చెన్నైలో పెరిగాను. ఆయన సినిమాలన్నీ చూసేవాడిని. 'బాషా' సినిమా అనుభవాన్ని ఎప్పటికీ మర్చిపోలేను. ఆ సినిమాకు 100వ రోజు కూడా టికెట్స్ దొరకలేదు. చివరి నిమిషంలో రెండు టికెట్స్ దొరికాయి. దీంతో నేను మా ఫ్రెండ్ వెళ్లాం. ఆరోజు థియేటర్‌లో అభిమానులు ఆ సినిమాను సెలబ్రేట్ చేసుకోవడం చూసి ఆశ్చర్యపోయాను. అప్పటికే వాళ్లు ఆ సినిమాను ఎన్నోసార్లు చూసి ఉంటారు. డైలాగులు కూడా తెలిసిపోయి ఉంటాయి. అయినా అందరూ ఆసక్తిగా చూడడం చూసి నేను షాకయ్యానని రామ్ తెలిపాడు. ఎవరైనా సక్సెస్ కావాలంటే వారికి రెండు ప్రధాన కారణాలు ఉంటాయి. ఎవరికి వారు తాము చేసే పని మీద శ్రద్ధ కలిగిఉండాలి. అలాగే దానికోసమే పుట్టాం అనిపించేలా చాలా కష్టపడాలి. నాకు ఆ రెండు లక్షణాలు ఉన్నాయి. అందుకే ఎప్పటికైనా విజయం సాధిస్తాననే నమ్మకం ఉందన్నాడు.

## ఈ నెల 28న 'అఖండ 2' ప్రీ రిలీజ్ ఈవెంట్

# చీఫ్ గెస్ట్ గా సీఎం రేవంత్ రెడ్డి.!





**షూటింగ్ బిజీ వల్ల రాలేకపోతున్న అల్లు అర్జున్.**

**డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా సినిమా విడుదల.**

**డిసెంబర్ 4న ప్రీమియర్ షోలకు ప్లాన్ చేస్తున్న నిర్మాతలు.**

**హైదరాబాద్ నవంబర్ 25:**
నందమూరి బాలకృష్ణ, డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న భారీ చిత్రం 'అఖండ 2'. డిసెంబర్ 5న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న నేపథ్యంలో చిత్ర బృందం ప్రమోషన్ కార్యక్రమాలను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా ఈ నెల 28న నిర్వహించనున్న ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలో రానుంది.

ఈ వేడుకను చాలా గ్రాండ్‌గా నిర్వహించేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. ఈ ఈవెంట్‌కు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌ను కూడా మరో అతిథిగా ఆహ్వానించినట్లు సమాచారం. అయితే, ప్రస్తుతం ఆయన అట్లీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా షూటింగ్‌లో బిజీగా ఉండటంతో ఈవెంట్‌కు రాలేకపోతున్నారని తెలిసింది. సినిమా విడుదలయ్యాక జరిగే సక్సెస్ మీట్‌లో బన్నీ పాల్గొనే అవకాశం ఉందని అంటున్నారు.

భారీ అంచనాల మధ్య వస్తున్న ఈ చిత్రాన్ని 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ అచంట, గోపీ అచంట నిర్మిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదలైన ఫస్ట్ గ్లింప్స్, 'జాజికాయ జాజికాయ' పాట ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. మరోవైపు, డిసెంబర్ 4వ తేదీ రాత్రి నుంచే పెయిడ్ ప్రీమియర్ షోలు ప్రదర్శించాలని నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన అనుమతుల కోసం చిత్ర బృందం ఎదురుచూస్తోంది.



# లంబాడీ లేడీగా మిల్కీబ్యూటీ!

మిల్కీబ్యూటీ తమన్నా ప్రయాణం బాలీవుడ్..టాలీవుడ్, కోలీవుడ్ లో దేదీప్య మానంగా సాగిపోతుంది. నటిగా, నర్తకిగా అన్ని రకాల అవకాశాలు అందుకుంటుంది. మూడు భాషల్లోనూ ఈ తరహా అవకాశాలతో సెకెండ్ ఇన్నింగ్స్ లోనూ బిజీగా ఉండటం అన్నది తమన్నాకే చెల్లింది. హీరోయిన్ గా అవకాశాలు తగ్గినా? అమ్మడు ఎక్కడా నిరుత్సాహ పడకుండా వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడంతో? దర్శక, నిర్మాతలు కూడా ఆమె విషయంలో అంతే పాజిటివ్ గా ఉండటం కలిసొచ్చింది. వివాదం లేని నటిగా పేరుండటంతో అవకాశాల పరంగా చాలా మంది నిర్మాతలకు మంచి ఆప్షన్ గా మారింది. రేంజర్ తో తమన్నా రొమాన్స్: ప్రతి భావంతురాల్ని ప్రోత్సహించడంలో తప్పేముందని నవతరం దర్శకులు అమ్మడికి మంచి అవకాశాలు కల్పిస్తున్నారు. ప్రస్తుతం తమిళ, హిందీ ప్రాజెక్ట్ లతో క్షణం తిరిక లేకుండా గడుపుతోంది. బాలీవుడ్ లో నాలుగు సినిమాలు..తమిళ్ లో ఓ చిత్రం చేస్తోంది. ఈ నేపథ్యంలో అజయ్ దేవగణ్ హీరోగా నటిస్తోన్న %-%రేంజర్%-% చిత్రంలో హీరోయిన్ గా ఎంపికైందనే ప్రచారం కొన్ని రోజులుగా జరుగుతోంది. తాజాగా అది నిజమేనని మేకర్స్ ధృవీకరించారు. యాక్షన్ అడ్వెంచర్ గా జగన్ శక్తి తెరకెక్కిస్తున్నారు. ఇందులో అజయ్ దేవగణ్ రేంజర్ పాత్రలో కనిపించనున్నాడు. ఆ రెండు పాత్రల తర్వాత: ఆయనకు జోడీగా తమన్నా? లంబాడీ యువతి పాత్రలో కనిపించనుందిట. అడవిలో సాహసాలు చేసే యువతిగా అమ్మడు కనిపించనుందని వినిపిస్తోంది. హీరో పాత్రకు ధీటుగా తమన్నా పాత్ర ఉంటుందని చిత్ర వర్గాల నుంచి లీకైంది. ఈ తరహా పాత్రను తమన్నా ఇంత వరకూ పోషించలేదు. ప్రియురాలిగా , కాలేజ్ స్టూడెంట్ గా ఎన్నో సినిమాల్లో నటించింది. %-%బాహుబలి%-% మొదటి భాగంలోనూ ఓ గూడేనాకి చెందిన యోధిరాలి పాత్రలో కనిపించింది. అవంతిక పాత్రలో ప్రేక్షకుల్ని అలరించింది. అటుపై %-%సైరా నరసింహారెడ్డి%-% చిత్రంలో నృత్య కళాకారిణి పాత్ర పోషించింది. ఈ రెండు పాత్రలు తమన్నా కెరీర్ కి ఎంతో ప్రత్యేకమైనవి. పాత్రల ఫరిది చిన్నదే అయినా? గొప్ప పాత్రలుగా నిలిచాయి. మళ్లీ ఆ తరహా పాత్రలు పోషించలేదు. తాజాగా %-%రేంజర్%-% లో లంబాడీ యువతి పాత్ర ఆమెకు సరికొత్త గుర్తింపును తెచ్చి పెట్టే అవకాశం ఉంది. అయితే ఈసినిమా రిలీజ్ కు మాత్రం ఏడాది సమయం పడుతుంది. చిత్రీకరణ దశలో ఉన్న ఈ చిత్రం షూటింగ్ సహా అన్ని పనులు పూర్తి చేసుకుని వచ్చే ఏడాది డిసెంబర్ లో రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. దీంతో పాటు, తమన్నా మరో నాలుగు హిందీ సినిమాలు కూడా పూర్తి చేయాల్సి ఉంది.


# హరిణ్యారెడ్డితో 27న రాహుల్ పెళ్లి

## సంగీత్ వేడుకల్లో క్రికెటర్ యజ్వేంద్ర చాహల్ రాక



స్టార్ సింగర్ రాహుల్ సిప్లిగంజ్ తనకి కాబోయే భార్య హరిణ్యా రెడ్డికు ఇచ్చిన స్పెషల్ గిఫ్ట్ ఇప్పుడు సోషల్ మీడియాలో సంచలనంగా మారింది. నవంబర్ 27న జరగనున్న వారి వివాహం కోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. సంగీత్ వేడుకలు అట్టహాసంగా జరుగుతున్న ఈ సమయంలో రాహుల్ ఇచ్చిన సర్‌ప్రైజ్‌కి హరిణ్య తెగ ఫిదా అయింది. టీమ్ఇండియా స్టార్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్‌ని స్వయంగా సంగీత్ వేడుకకు ఆహ్వానించి, తన కాబోయే భార్యకు రాహుల్ స్పెషల్ ట్రీట్ ఇచ్చాడు. చాహల్‌ను చూసి హరిణ్య ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. హరిణ్య తన సోషల్ మీడియాలో .. ఇంత పెద్ద గిఫ్ట్ నా జీవితంలో మర్చిపోలేను. థ్యాంక్ యూ రాహుల్! అంటూ చాహల్‌తో దిగిన ఫోటోలు సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఇవి నెట్టింట వైరల్ అవుతున్నాయి. హరిణ్యా రెడ్డి చాహల్‌కు వీరాభిమాని. ఆమె తన పోస్ట్‌లో మా సంగీత్‌కు వచ్చి మా వేడుకను ప్రత్యేకం చేసినందుకు చాహల్ గారికి ధన్యవాదాలు అని రాసింది. ప్రస్తుతం రాహుల్ సిప్లిగంజ్, హరిణ్య రెడ్డి, క్రికెటర్ చాహల్ కలిసి దిగిన ఫొటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుండగా, వీటిని చూసిన అభిమానులు, నెటిజన్లు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. ఇటీవల రాహుల్, హరిణ్యా కలిసి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానించిన విషయం తెలిసిందే. హరిణ్యా రెడ్డి నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి సోదరుడి కుమార్తె.

# 28న నెట్‌ఫ్లిక్స్‌లో మాస్ జాతర రిలీజ్




మాస్ మహారాజా రవితేజ హీరోగా నటించిన 75వ చిత్రం 'మాస్ జాతర'. యంగ్ బ్యూటీ శ్రీలీల హీరోయిన్ గా కనిపించిన ఈ సినిమాకు భాను భోగవరపు దర్శకత్వం వహించాడు. అక్టోబరు 31న ప్రీమియర్స్ తో వరల్డ్ వైడ్ గా రిలీజ్ అయింది. కానీ ప్రీమియర్ షో నుండే ఈ సినిమా ఫ్లాప్ టాక్ తెచ్చుకుంది. రొటీన్ రెగ్యులర్ కథ, బోరింగ్ స్క్రీన్ ప్లేతో ఆడియెన్స్ కు విసుగుతెప్పించాడు దర్శకుడు. రాజేంద్ర ప్రసాద్ క్రింజ్ కామెడి నవ్వుతెప్పించకపోగా విసిగించింది. కనీసం మినిమం వసూళు కూడా రాబట్టలేక రవితేజ కెరీర్ లో మరో డిజాస్టర్ గా మిగిలింది. రిలీజ్ కు ముందే మాస్ జాతర డిజిటల్ రైట్స్ ను నెట్ ఫ్లిక్స్ భారీ ధరకు కొనుగోలు చేసింది. థియేటర్ లో ఫ్లాప్ అయినా ఈ సినిమా ఓటీటీ రిలీజ్ డేట్ ఫిక్స్ చేసుకుంది. ఈ నెల 28 నుండి నెట్ ఫ్లిక్స్ ఈ సినిమాను స్ట్రీమింగ్ కు తీసుకురాబోతుంది. తెలుగు, తమిళ్, మలయాళం, కన్నడ భాషలలో ఈ సినిమాను స్ట్రీమింగ్ తీసుకువస్తుంది నెట్ ఫ్లిక్స్. థియేటర్ లో రిలిజ్ అయిన 28 రోజుల తర్వాత మాస్ జాతర ను స్ట్రీమింగ్ చేస్తుంది నెట్ ఫ్లిక్స్.

# ఆస్కార్ బరిలో 'మహావతార్ నరసింహ' చిత్రం

భారతీయ యానిమేషన్ రంగంలో సరికొత్త చరిత్ర సృష్టిస్తూ, విజువల్ వండర్‌గా తెరకెక్కిన 'మహావతార్ నరసింహ' చిత్రం అంతర్జాతీయ వేదికపై సత్తా చాటింది. ప్రతిష్ఠాత్మక 98వ అకాడమీ అవార్డుల (ఆస్కార్స్ 2026) బరిలో ఉత్తమ యానిమేటెడ్ ఫీచర్ ఫిల్మ్ కేటగిరీకి అర్హత సాధించిన చిత్రాల జాబితాలో చోటు దక్కించుకుంది. దర్శకుడు అశ్విన్ కుమార్ రూపొందించిన ఈ చిత్రం, ప్రపంచవ్యాప్తంగా పోటీ పడుతున్న 35 మేటి చిత్రాలతో పాటు ఈ అరుదైన గౌరవాన్ని అందుకుంది.

భారతీయ పురాణ గాథలకు హాలీవుడ్ స్థాయి సాంకేతికతను జోడించి, క్లీమ్ ప్రొడక్షన్స్ నిర్మించి, హొంబలే ఫిల్మ్స్ సమర్పించిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించడమే కాకుండా విమర్శకుల ప్రశంసలు సైతం అందుకుంది. ఇప్పుడు ఆస్కార్ బరిలో నిలవడం భారతీయ సినిమాకు, ముఖ్యంగా యానిమేషన్ పరిశ్రమకు గర్వకారణంగా మారింది. ఈ రేసులో 'మహావతార్ నరసింహ'.. డిస్నీ వారి 'జూటోపియా 2', 'కే పాప్ డెమన్ హంటర్స్', జపాన్‌కు చెందిన 'డెమన్



స్లేయర్: కిమెత్సు నో యాబా %-% ఇన్ఫినిటీ కాజిల్', 'స్కార్లెట్' వంటి ప్రపంచ ప్రఖ్యాత యానిమేషన్ చిత్రాలతో పోటీపడనుంది.'మహావతార్ నరసింహ' దర్శకుడు అశ్విన్ కుమార్‌కు ఇది తొలి చిత్రం కావడం విశేషం. చిన్నతనం నుంచి హాలీవుడ్ యాక్షన్ చిత్రాలు, జపనీస్ యానిమే సిరీస్‌లు తనపై తీవ్ర ప్రభావం చూపాయని ఆయన తెలిపారు. ది హాలీవుడ్ రిపోర్టర్‌తో మాట్లాడుతూ, "'టెర్మినేటర్', 'జురాసిక్ పార్క్', 'అవతార్' వంటి హాలీవుడ్ చిత్రాలు, అలాగే మహాభారతం వంటి మన పురాణ గాథలు నన్ను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఆ స్ఫూర్తితోనే భారతీయ కథను అంతర్జాతీయ స్థాయిలో చెప్పాలనుకున్నాను. నేను యానిమేలకు పెద్ద అభిమానిని. నా బాల్య స్మృతులు, నేను చూసిన సినిమాల ప్రభావమే ఈ చిత్రం" అని వివరించారు.

98వ అకాడమీ అవార్డుల ప్రదానోత్సవం 2026 మార్చి 15న జరగనుంది. ఈ కార్యక్రమం ఏబీసీ ఛానల్‌లో ప్రత్యక్ష ప్రసారం కానుంది. ప్రపంచవ్యాప్తంగా 35 చిత్రాలు పోటీ పడుతున్న ఈ కేటగిరీలో భారతీయ చిత్రం షార్ట్‌లిస్ట్ కావడం ఒక చారిత్రక మైలురాయి. ప్రస్తుతం ఈ చిత్రం ప్రముఖ డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లలో వీక్షకుల కోసం అందుబాటులో ఉంది. ఈ అద్భుతమైన విజయం భవిష్యత్తులో మరిన్ని భారతీయ యానిమేషన్ చిత్రాలకు అంతర్జాతీయ ద్వారాలు తెరుస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613